REGD NO : APTEL 16144

# జనస్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com



నిజాలను నిర్లక్ష్యం చేస్తే అవి రెట్టింపు శక్తితో ప్రతీకారం తీర్చుకుంటాయి

- సర్దార్ వల్లభాయ్ పటేల్

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900

సంపుటి : 1 | సంచిక : 154 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : (09-07-2023) | పేజీలు : 8

# సమగ్ర అధ్యయనం తర్వాతే పొత్తులపై నిర్ణయం

- నిస్వార్థంగా కష్టపడితే అధికారం దానంతటదే వస్తుంది
- వైసీపీ అరాచక పాలనతో 70 శాతం ప్రజలు విసిగిపోయారు
- రాష్ట్రానికి స్థిరత్వం తీసుకురావడమే జనసేన లక్ష్యం
- వారాహి విజయ యాత్ర సాగిన నియోజకవర్గాల ఇంఛార్జులు, పరిశీలకుల సమావేశంలో
- జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్



**మంగళగిరి, (జనస్వరం) :** పొత్తుల గురించి ఆలోచించేందుకు సమయం ఉంది.. ఒంటరిగా వెళ్లాలా, కలిసి వెళ్లాలా అనేది తరవాత మాట్లాడుకునే విషయమని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. మండల స్థాయిలో సమగ్ర అధ్యయనం తర్వాతే పొత్తులపై నిర్ణయం తీసుకుంటామన్నారు. మనం బలంగా పని చేస్తే అధికారం దానంతట అదే వచ్చి తీరుతుందని.. నాయకులు అందుకు అనుగుణంగా అడుగులు వేయాలని దిశానిర్దేశం చేశారు. ఆదివారం నుంచి ప్రారంభం కాబోయే వారాహి విజయ యాత్ర మలి దశకు ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని కోరారు. తొలి దశ వారాహి విజయ యాత్రకు సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో వారాహి విజయ యాత్ర సాగిన నియోజకవర్గాల ఇంచార్జులు, పరిశీలకులతో శనివారం సాయంత్రం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... "జనసేన పార్టీ ప్రజల్లోకి బలంగా వెళ్తుంది. ఎలాంటి సమస్యపై మనం మాట్లాడినా అది ప్రజల్లోకి చేరిపోతోంది. పార్టీ ప్రజల్లోనే ఉంది. ఉభయ గోదావరి జిల్లాల్లో అది మరింత బలంగా ఉంది. యాత్రకు జనం వస్తున్నారు నాయకత్వం దాన్ని అందిపుచ్చుకోవాలి. వారాహి విజయ యాత్ర విజయం తాలూకు పునాదులను ఆసరాగా చేసుకుని ముందుకు వెళ్లాలి.

**రూల్ ఆఫ్ లాను వైసీపీ విస్మరించింది.**

ఆంధ్రప్రదేశ్‌లో రూల్ ఆఫ్ లా నాశనం అయిపోయింది. ఏ పార్టీ అయినా రూల్ ఆఫ్ లాకి కట్టుబడి పని చేయాలి. వైసీపీ దాన్ని పూర్తిగా విస్మరించింది. వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ అనే అంశాన్ని అవివేకంతో మాట్లాడడం లేదు. జగన్ రెడ్డి, వైసీపీ నాయకులు వెళ్లే మార్గం తప్పు. వైసీపీ పాలనలో అవినీతి తారా స్థాయికి చేరిపోయింది. వైసీపీ అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లో మనం రోడ్ల మీదకు రావాల్సి వచ్చింది. వైసీపీని ఎన్నుకున్న వారం రోజుల్లోనే ప్రజలకు చేసిన తప్పు అర్థం అయిపోయింది. కొంత మందికి రోజులోనే ఒక్క అర్థం అయిపోయింది. ఇప్పుడు 70 శాతం ప్రజలకు తెలిసిపోయింది. రాష్ట్రంలో గంజాయి విక్రయాలు పెరిగిపోయాయి. 30 వేల మంది అమ్మాయిలు మిస్సయ్యారు. ఈ అంశం మీద కనీసం రివ్యూ చేసే పరిస్థితులు లేవు. ఇది చాలా పెద్ద సమస్య. అయినా ఈ అంశం మీద కనీసం ఎవరూ మాట్లాడరు. ఇలాంటి పరిస్థితుల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోలేకపోతే రాష్ట్రం అధోగతి పాలవుతుంది. రాష్ట్రానికి స్థిరత్వం తీసుకురావడమే వచ్చే ఎన్నికల తాలూకు ముఖ్య ఉద్దేశం" అని అన్నారు.

**వైసీపీ నాయకుల అవినీతి తారా స్థాయికి చేరింది**
**- నాదెండ్ల మనోహర్**

పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ "ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో వారాహి యాత్రకు విశేష స్పందన లభించింది. ముఖ్యంగా యువత, మహిళలు ప్రతి అడుగులో బ్రహ్మరథం పట్టారు. నియోజకవర్గాలవారీగా బాధ్యతలు స్వీకరించి ఈ కార్యక్రమ విజయానికి కృషి చేసిన ఇంఛార్జులను అభినందిస్తున్నాం. యాత్రలో భాగంగా ఏర్పాటు చేసిన ముఖాముఖి సమావేశాల్లో వివిధ వర్గాల నుంచి స్థానిక సమస్యలపై లోతుగా అధ్యయనం చేయగలిగాం. జనవాణి కార్యక్రమంలోనూ సమస్యలతో పాటు స్థానికంగా జరుగుతున్న దౌర్జన్యాలు పవన్ కళ్యాణ్ దృష్టికి వచ్చాయి. వైసీపీ ప్రజా ప్రతినిధుల దౌర్జన్యాలు మామూలుగా లేవు. అవినీతి విపరీతంగా పెరిగిపోయింది. ప్రతి నియోజకవర్గంలో జనసేన పార్టీ మీ వెంట ఉంటుందన్న ధైర్యాన్ని పవన్ కళ్యాణ్ ఇచ్చారు. ఆ స్ఫూర్తిని స్థానిక నాయకత్వం కొనసాగించాలి. క్షేత్ర స్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమాలు ముందుకు తీసుకువెళ్లాలి. మీడియా కథనాల ఆధారంగా ఓటరు జాబితాలో చాలా అవకతవకలు చోటు చేసుకున్నట్టు అర్థమవుతోంది. స్థానిక నాయకత్వం బూత్ లెవల్ ఆఫీసర్ నుంచి ఓటరు లిస్టు తీసుకుని చెక్ చేసుకోండి. వ్యవస్థల్ని దుర్వినియోగం చేసి లబ్ధిపొందాలని ప్రభుత్వంలో ఉన్న వారు చూస్తున్నారు. ప్రజలకు సమస్య వచ్చినప్పుడు జనసేన నాయకులు అండగా నిలిచారన్న భావన ప్రజల్లో కలిగించాలి. ప్రతి ఓటరుతో సంబంధాలు కొనసాగించాలి. మూడు వారాల ప్రచారంతో గెలిచేస్తామనుకోవద్దు. నియోజకవర్గాల వారీగా సమస్యలు మారిపోతున్నాయి. అవసరం అయితే లబ్దిదారులను వెంట పెట్టుకుని స్పందన కార్యక్రమానికి వెళ్లండి. మీరు ప్రజల పక్షాన నిలిస్తే వారు మిమ్మల్ని ఆశీర్వదిస్తారు. ప్రజలు సత్వర న్యాయం కోసం సమస్యలు నేరుగా పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువస్తున్నారు. వారాహి విజయ యాత్ర విజయానికి ఎంతో మంది కృషి చేశారు. ఆ శ్రమను వృథా కానీయొద్దు" అన్నారు.

వివరాలు 4 లో ...




# రైతులు సాగు నీటి కోసం రోడ్డెక్కే పరిస్థితి తీసుకువచ్చారు

- అన్నదాత కష్టాల్లో ఉంటే పాలకుల్లో స్పందన లేదు
- స్పందించే గుణం లేని ప్రభుత్వం స్పందన కార్యక్రమం నిర్వహిస్తోంది.
- వ్యవసాయం, నీటి పారుదల రంగాల పట్ల వైసీపీకికి చిత్తశుద్ధి లేదు
- జనసేన ప్రభుత్వంలో గుంటూరు ఛానల్ పర్చూరు వరకు పొడిగిస్తాం.
- వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ కోసం రైతులు కలసి రావాలి
- గుంటూరులో నల్లమడ రైతు సంఘం దీక్షలో జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్
- రైతుల పోరాటానికి జనసేన తరపున సంఘీభావం



**గుంటూరు (జనస్వరం) :** రైతులు నీటి కోసం పోరాటం చేసే పరిస్థితులు రావడం దారుణమని.. రైతుని నిర్వీర్యం చేసేందుకు ఈ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టాలని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. ఈ ప్రభుత్వానికి వ్యవసాయం, నీటిపారుదల రంగాల పట్ల చిత్తశుద్ధి లేదన్నారు. రైతులు కష్టాల్లో ఉన్నా ఈ ప్రభుత్వానికి స్పందన లేదనీ, స్పందించే గుణం లేని ప్రభుత్వం స్పందన కార్యక్రమం నిర్వహించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాష్ట్ర భవిష్యత్తుని దృష్టిలో ఉంచుకుని వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ కోసం రైతాంగం కలసి రావాలని కోరారు. జనసేన పార్టీ ప్రభుత్వంలో గుంటూరు ఛానల్ ను పర్చూరు వరకు తీసుకువస్తామని హామీ ఇచ్చారు. గుంటూరు ఛానల్ పర్చూరు వరకు పొడిగించాలని డిమాండ్ చేస్తూ నల్లమడ రైతు సంఘం ఆధ్వర్యంలో గుంటూరు కలెక్టరేట్ ఎదుట 11 రోజులుగా నిర్వహిస్తున్న నిరసన దీక్షలో పాల్గొని జనసేన పార్టీ తరపున సంఘీభావం తెలిపారు. గుంటూరు ఛానల్ పొడిగింపు ఆవశ్యకతను రైతులు, మహిళా రైతుల మాటల్లో విన్నారు. అనంతరం మనోహర్ మాట్లాడుతూ "ప్రతి అడుగులో పొరపాట్లు చేస్తూ.. ప్రజల్ని మభ్యపెట్టేందుకు వైసీపీ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టాలి. రాష్ట్ర భవిష్యత్తు కోసం రైతుని నిర్వీర్యం చేసే ప్రయత్నాలను అడ్డుకోవాలి. వ్యవసాయం, నీటిపారుదల రంగాలపై వైసీపీ ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి లేదు. ప్రభుత్వం గతంలో చేసిన వాగ్దానాలు

వివరాలు 4 లో ...




కిలో టమాటాలు రూ.140

# వరదొస్తే... వార్నాయనో!

**- వణికిపోతున్న పోలవరం నిర్వాసితులు**
**- ఏటా వర్షాకాలంలో పడరాని పాట్లు**
**- నాలుగేళ్లుగా దయనీయ స్థితిగతులు**
**- పునరావాసం పట్టని ప్రభుత్వం**
**- మొక్కుబడి చర్యలతో కాలక్షేపం**

వాళ్లు... వర్షాకాలం వచ్చిందంటే చాలు ఉలిక్కి పడతారు!
వానలు పెరిగేకొద్దీ బితుకుబితుకుమంటూ బతుకుతారు!
ఇక వరదలంటూ వస్తే దయనీయస్థితిలో పడిపోతారు!
ఒకరు కారు, ఇద్దరు కారు వేలాది మంది కుటుంబాల దయనీయ స్థితి ఇది...
నాలుగేళ్లుగా నరకయాతన అనుభవిస్తున్న అభాగ్యుల ఆవేదన ఇది...
ఎవరు వాళ్లు?
పోలవరం కోసం నిర్వాసితులుగా మారిన వాళ్లు..
ప్రభుత్వ హామీలు నమ్మి దగా పడిన వాళ్లు...
తరతరాలుగా సంక్రమించిన పొలాల్ని వదులుకున్న వాళ్లు...
ఉన్న ఊరిని, ఇంటిని విడిచి వలసపోయిన వాళ్లు...
ఆదాయం లేక అలమటిస్తున్నవాళ్లు...
నిజానికి వాళ్లు చేసింది అపూర్వమైన త్యాగం!
లక్షలాది ఎకరాలను సస్యశ్యామలం చేయడానికి ఉన్న ఆస్తుల్ని వదులుకోడానికి సిద్ధపడిన ఆదర్శం!
అలాంటి వాళ్ల త్యాగానికి, ఆదర్శానికి ఓ అర్థం లేకుండా చేస్తోంది వైకాపా ప్రభుత్వం!
ఒకరు కాదు.. ఇద్దరు కాదు.. 373 ఆవాస గ్రామాల్లోని 99,655 కుటుంబాలకు చెందన లక్షలాది మంది దుర్భర పరిస్థితులను పట్టించుకోకుండా కబుర్లతో కాలక్షేపం చేస్తోంది జగన్ ప్రభుత్వం!
ఏటా వర్షాలు పడుతున్నాయి.. ఆ తర్వాత వరదలూ వస్తున్నాయి..
వరదల కంటే ముందుగానే వారికి పునరావాసం చూపిస్తామంటూ వైకాపా ప్రభుత్వం ఏటా హామీలు గుప్పిస్తూనే ఉంది...
తీరా ఆచరణ దగ్గరకి వచ్చేసరికి నిర్లక్ష్యం చూపిస్తూనే ఉంది...

**నాలుగేళ్లుగా ఇదే పరిస్థితి!**

గత ఏడాది వరదల్లో 300 పైగా ఆవాస ప్రాంతాలు ముంపునకు గురయ్యాయి. కొన్ని ఊళ్లు నీట మునగ్గా, మరి కొన్ని వరద వల్ల బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయి నానా పాట్లూ పడ్డారు. వేలాది మంది బాధితులు ఏ గుట్ట కనిపడితే దాని పైకి ఎక్కి గుడారాలు వేసుకుని రోజుల తరబడి నరకయాతనలు పడ్డారు. ఆఖరికి కాలకృత్యాలు తీర్చుకోడానికి సైతం వీలు లేని దుర్భర పరిస్థితులను ఎదుర్కొన్నారు. అయినా జగన్ ప్రభుత్వంలో చలనం లేదు. వర్షాకాలం రాకుండానే వీరి సురక్షిత జీవనం గురించి ఏర్పాట్లు చేయాల్సి ఉండగా, చేష్టలుడిగి కాలక్షేపం చేయడం వల్ల ఇప్పుడు మళ్లీ వరదల సమయం వచ్చేసింది. ఇప్పటికిప్పుడు వీరి పరిస్థితులు మారే అవకాశం లేదు. ఈసారి కూడా వరదల బారిన పడకతప్పని దారుణ పరిస్థితుల్లో ఆయా ప్రాంతాల్లోని లక్షలాది మంది ఉలిక్కిపడుతున్నారు. వీళ్లందరి దయనీయ స్థితిని తెలుసుకునే ముందు, దేశంలోనే ప్రతిష్మాత్మకమైన పోలవరం ప్రాజెక్టు గురించి తరచి చూడాలి. ఆ సామాన్యులు చేసిన త్యాగం ఏమిటో, వాళ్లందరూ ఇప్పుడు నానా కష్టాలు పడడానికి కారణం ఏమిటో తెలుసుకోవాలి.

**వివరాలు ఘనం...వాస్తవాలు హీనం!**

పోలవరం ప్రాజెక్టు ఒక్క ఆంధ్రప్రదేశ్‌కే కాదు, మొత్తం దేశానికే ప్రతిష్టాపకమైనది. ఉభయగోదావరి జిల్లాల్లో లక్షలాది ఎకరాలకు సాగునీరు, లక్షలాది మంది ప్రజలకు తాగునీరు అందించడంతో పాటు విద్యుదుత్పత్తికి కూడా దోహద పడే బహుళ ప్రయోజనకరమైన ప్రాజెక్టు ఇది. దక్షిణ గంగగా పేరొందిన గోదావరి నదిపై నిర్మించే ఈ ప్రాజెక్టు వివరాలన్నీ ఘనంగానే ఉంటాయి. అయితే ఈ ప్రాజెక్టు కింద కట్టే భారీ ఆనకట్ట, దానికి ఇరు పక్కలా నిర్మించే కాలువల వల్ల అనేక పల్లపు ప్రాంతాలు నీటితో నిండిపోతాయి. అలా మునిగిపోయే ప్రాంతాల్లో వందలాది గ్రామాలు కూడా ఉన్నాయి. వాటిలో అనేక గిరిజన గ్రామాలు, సామాన్య గ్రామాలు కూడా ఉన్నాయి. అలా మొత్తం 222 రెవెన్యూ గ్రామాలకు చెందిన 373 గ్రామాలు ముంపునకు గురవుతాయని అంచనా వేశారు. ఆయా గ్రామాల్లో ఉండే దాదాపు లక్ష కుటుంబాల వారిని వేరే చోట్లకు తరలించాలని ప్రతిపాదించారు. ఇలా నిర్వాసితులుగా మారే వారి కోసం వేరే ప్రాంతాల్లో కాలనీలు కట్టించాలని, వారికి పరిహారాలు అందించి వాటిలోకి తరలించాలని ప్రభుత్వం సంకల్పించింది. ఆ మేరకు అధికారులు ఆయా ప్రాంతాల వారందరినీ కలిసి గ్రామాలు ఖాళీ చేస్తే లక్షలాది రూపాయల పరిహారంతో పాటు, సకల సౌకర్యాలతో కూడిన పక్కా కాలనీలలో నివాసం అందిస్తామని హామీలు ఇచ్చారు. ఫలితంగా ఆయా గ్రామాల్లో ఉన్న గిరిజనులు, సామాన్యులు తమ పొలాలని, ఇళ్లని కూడా ప్రభుత్వానికి అప్పగించారు. ఇంతవరకు బాగానే ఉంది. కానీ ప్రభుత్వం చెప్పినట్టు వారికి కాలనీలు నిర్మించడంలోను, పరిహారం అందించడంలోను జరుగుతున్న తీవ్రమైన ఆలస్యం, వాళ్ల త్యాగాన్ని పరిహాసం చేస్తోంది. పొలాల్ని అప్పగించడం వల్ల వీరిలో చాలా మందికి ఉపాధి లేకుండా పోయింది. ఊళ్లకి ఊళ్లలో ఇదే పరిస్థితి కాబట్టి వాళ్లకి కూలి పని కూడా దొరకని దుస్థితి చాలా చోట్ల కనిపిస్తోంది. అయితే ఏళ్లు గడిచిపోతున్నా వాళ్లకి కట్టి ఇస్తామన్న కాలనీల పని పూర్తికాకపోవడంతో ఈ ప్రాజెక్టు నిర్వాసితుల్లో అత్యధికుల పరిస్థితి రెంటికీ చెడ్డ రేవడిలా తయారైంది.

**హామీలిచ్చి ఆచరణ మరిచిన జగన్ ప్రభుత్వం**

ఈ నేపథ్యంలో నాలుగేళ్ల క్రితం వైకాపా అధినేత హోదాలో జగన్ అనేక హామీలు గుప్పించారు. నిర్వాసితుల్లో ఆశలు రేకెత్తించారు. తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ చేసిందేమీ లేదు. నిర్వాసితుల స్థితిగతులు మారింది లేదు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు ఇచ్చే పరిహారాన్ని పది లక్షల వంతున పెంచుతానని జగన్ నమ్మబలికారు. తర్వాత జీవో అయితే విడుదలైంది కానీ బాధితులకు ఆ మేరకు పరిహారం ముట్టింది లేదు. నిర్వాసితులకు సకల సౌకర్యాలతో కూడిన కాలనీల నిర్మాణాన్ని త్వరితంగా అందజేస్తానని కూడా జగన్ వ్రాక్కుచ్చారు. అదీ జరిగింది లేదు. తమ పరిస్థితులకు విసిగిపోయిన పోలవరం నిర్వాసితులు నిరసనలు, నిరాహార దీక్షలకు సైతం దిగినా వైకాపా ప్రభుత్వం పట్టించుకున్నది లేదు. ఇప్పటికీ వీరి కోసం నిర్మిస్తామన్న కాలనీలలో పనులు నత్తనడకన సాగుతున్నాయి. చాలా మంది అసంపూర్తిగా నిర్మించిన కాలనీలకే వెళ్లి అరకొర వసతుల మధ్య అష్టకష్టాలు పడుతున్నారు. చాలా కాలనీలలో ఇళ్లకు తలుపులు లేవు. స్నానాల గదులకు సైతం గుమ్మాలు పెట్టడపోవడంతో తడికలో, చీరలో అడ్డం పెట్టుకుని అవస్థలు పడుతున్న కుటుంబాలు వేలల్లో ఉన్నాయి. పోనీ పరిహారమైనా అందిందా అంటే, అదీ అంతంత మాత్రమే. నిర్వాసితులకు మొత్తం 8,112 కోట్ల రూపాయలను అందించాల్సి ఉండగా ఇంతవరకు కేవలం 580 కోట్ల రూపాయలనే ఇచ్చారు. ఇది జాతీయ ప్రాజెక్టు కాబట్టి ఇటు రాష్ట్ర ప్రభుత్వం, అటు కేంద్ర ప్రభుత్వం కూడా నిధులను సమకూర్చాల్సి ఉంది. కానీ కాలనీల నిర్మాణంలో, పరిహారం అందజేతలో ప్రగతిని చూపించి

## ఎడిటోరియల్

పోలవరం ప్రాజెక్టు అథారిటీకి నివేదిస్తేనే, కేంద్రం ఆ మేరకు నిధులను విడుదల చేస్తుంది. అయితే జగన్ ప్రభుత్వం చేయాల్సిన పనులలోనే తీవ్రమైన జాప్యం, నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం ఎదురవుతుండడంతో నిర్వాసితుల బాధలు తీరడం లేదు. ఇక పూర్తయిన కాలనీల్లో కూడా అనేక సమస్యలు తాండవిస్తున్న యదార్థం కనిపిస్తోంది. ప్రాజెక్టు నిర్వాసితుల కోసం పోలవరం, గోపాలపురం, కొయ్యలగూడెం, బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి, జంగారెడ్డిగూడెం, దేవీపట్నం తదితర ప్రాంతాల్లో కాలనీల నిర్మాణాన్ని చేపట్టినా ఒక్క కాలనీలో కూడా సదుపాయాలు సరిగా లేకపోవడం జగన్ ప్రభుత్వం నిష్క్రియాపరత్వానికి, ఉదాసీనతకి నిలువెత్తు సాక్ష్యంగా కనిపిస్తోంది. భూసేకరణలో రైతులకు అన్యాయం జరిగిందంటూ గుండెలు బాదుకున్న జగన్ తాము అధికారంలోకి రాగానే ఎకరాకు రూ. 5 లక్షలు అదనంగా ఇస్తానంటూ ఆశ పెట్టారు. అది కూడా నాలుగేళ్లుగా అమలు కానే లేదనేది కఠోర వాస్తవం. కిందటేడాది వరదల సందర్భంగా జగన్ ఇచ్చిన హామీలకు కూడా అతీగతీ లేకుండా పోయింది. “రెండు నెలల్లో 107 గ్రామాలను ఖాళీ చేయించి, ఆ కుటుంబాలకు అన్ని రకాల పరిహారం చెల్లించి, ఇళ్లు కేటాయిస్తాం” అంటూ ప్రచారం చేశారు. జగన్ చెప్పిన గడువు ముగిసి పది నెలలు దాటినా ఇంత వరకు ఒక్క కుటుంబానికి కూడా ప్రయోజనం జరగలేదు. ఈ నేపథ్యంలో ఇప్పుడు మళ్లీ వరదల కాలం వచ్చేసింది. అందుకనే వర్షాలు పడుతుంటే నిర్వాసిత కుటుంబాలకు చెందిన లక్షలాది మంది గుండెలు గుభేలుమంటున్నాయి. గతంలో భద్రాచలం వద్ద వరద స్థాయి 60 అడుగులు దాటితే నిర్వాసిత గ్రామాలు ముంపునకు గురయ్యేవి. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం మొదలైన తరువాత ఇప్పుడు 40 అడుగులు దాటితే చాలు నీటి ముంపునకు గురవుతున్నాయి. అటు పునరావాస ప్రాంతాల్లో సౌకర్యాల విషయంలో కానీ, ఇటు పరిహారంలో కానీ, ఇటు కాలనీల నిర్మాణంలో కానీ... ఇలా ఏ అంశం తీసుకున్నా అది వైకాపా ప్రభుత్వం నిష్క్రియాపరత్వానికి నిదర్శనంగానే కనిపిస్తోంది.



# పేడడా రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో ఆరు గ్రామాల రైతులు కలిసి కలెక్టర్ కు ఫిర్యాదు

- బ్రిడ్జి నిర్మాణం చేపట్టకుంటే.. నిరాశ్రయులం అవుతాం ..!
- సరుబుజ్జిలి మండలం అమృత లింగా నగరం రైతులు ఆవేదన.
- జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పేడడా రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో ఆరు గ్రామాల రైతులు కలిసి కలెక్టర్‌కు ఫిర్యాదు.



**ఆముదాలవలస (జనస్వరం) :** సరుబుజ్జిలి మండలం బొప్పడం పంచాయతీ పరిధిలో అమృత లింగా నగరం గ్రామపరిధి జగనన్న కాలనీ వద్ద వంశధార నాగావళి అనుసంధాన కాలువ పనులు వద్ద జంబాడ రోడ్డును కాలువ క్రాస్ అవ్వడంతో అక్కడ రోడ్డును తవ్వేస్తామని అధికారులు సన్నాయి అవడంతో అక్కడ బ్రిడ్జి లేకపోతే ఆరు గ్రామాలు రైతులు నిరాశ్రయులు అవుతామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఆరు గ్రామాల రైతులతో జనసేన పార్టీ ఆమదాలవలస నియోజకవర్గ ఇన్చార్జ్ పేడడ రామ్మోహన రావు ఆధ్వర్యంలో రైతులతో కలిసి శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ కు, ఇరిగేషన్ శాఖ సూపరిండెంట్ ఆఫ్ ఇంజినీర్ వారికి స్పందనలో ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళ్తే అదే రోడ్డు వద్ద వంశధార నాగావళి అనుసంధా కాలువ పనులు సుమారు 200 మీటర్ల ఆరు సంవత్సరాలుగా ఆగిపోయాయి, అందుకు కారణం కొందరు రైతులు భూములకు పరిహారం చాలుదంటూ కోర్టుకు వెళ్లడం వల్ల పనులు ఆగిపోయాయి. అదే ప్రాంతంలో సరుబుజ్జి నుంచి జాంబాడ, మురగడ, బూచేంద్రి మీదుగా కడగండి పోవుటకు 40 అడుగుల వెడల్పుతో ప్రధాని రహదారి ఉంది. ఈ రహదారి వలన బొప్పడం, అమృత లింగా నగరం గ్రామాలకు చెందిన రైతులకు సుమారు 500 ఎకరాల వ్యవసాయ సేద్య భూములు కొండకు అనుకోని ఉన్నాయి. అయితే ప్రస్తుతం ఈ సంవత్సరం ఆగస్టు నెలలోగా వంశధార నాగావళి అనుసంధ కాలువ పనులు పూర్తిచేసి నీరు అందించాలని సీఎం జగన్ స్థానికంగా ఏమైనా సమస్యలు ఉంటే వెంట వెంటనే పరిష్కారం చేసి, రైతులతోమాట్లాడి ఒప్పించేలా ఉన్నతాధికారులకు, స్థానిక నియోజక వర్గం ఎమ్మెల్యేలకు చెప్పడంతో ప్రస్తుతం ఆ పనులు రెండు రోజులుగా ప్రారంభం చేశారు. ఇరిగేషన్ శాఖ అధికారులు గురువారం వచ్చి పనులను పరిశీలించి, రోడ్డుపై ఎటువంటి బ్రిడ్జి లేదని దాని తవ్వేస్తామని, ఈ ప్రదేశంలోనే వంశధార నాగావళి అనుసంధాన కాలువ క్రాసింగ్ అవుతుందని, వారు అక్కడే ఉన్న కొందరు స్థానిక రైతులకు తెలుపడంతో వారు ఒక్కసారి ఆడ్ చేయదానికి గురయ్యారు. ఈ విషయాన్ని గ్రామస్తులకు చేరవేశారు. ఈ క్రాసింగ్ వద్ద బ్రిడ్జ్ కడతారని ఇంతవరకు స్థానిక ప్రజలు అనుకున్నారు, ఇప్పుడు ఒక్కసారిగా అధికారులు లేదని చెప్పడంతో వారిలో ఆందోళన మొదలై సుమారు 200 పైగా గ్రామప్రజలు అక్కడకు చేరుకొని, బ్రిడ్జి లేకపోతే పనులు జరగనివ్వమని అడ్డుకున్నారు. దీంతో అక్కడే ఉన్న, ఇరిగేషన్ అధికారులు, కాంట్రాక్టర్‌తో వారికి మధ్యకొంత సంఘర్షణ జరిగింది. దీంతో వారు పనులు ఆపివేసి, ఈ విషయాన్ని ఫోన్లో ఉన్నత అధికారులకు తెలియపరిచారు. వారంతా అక్కడే కూర్చుని బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని నినాదాలు చేస్తూ సుమారు ఐదు గ్రామాలకు చెందినటువంటి ప్రజలు తీర్మానం చేసి సంతకాలతో కూడిన దరఖాస్తులను తయారు చేశారు. వీటిని కలెక్టర్‌కి, సూపరిండెంట్ ఆఫ్ ఇంజనీర్ ఇరిగేషన్ వారికి, స్థానిక ఎమ్మెల్యేకు సంతకాలతో కూడిన దరఖాస్తును సోమవారం ఇస్తామని తెలిపారు. జాంపాడు రోడ్డు క్రాసింగ్ వద్ద బ్రిడ్జి నిర్మాణం చేపట్టకుండా అధికారులు పనులు ముందుకు వెళితే అన్ని గ్రామాల ప్రజలు వచ్చి పనులు అడ్డుకొని, నివాసం ఏర్పాటు చేసుకుంటామని వారికి తెలిపారు. మా అభ్యర్థన మన్నించి బ్రిడ్జి ని నిర్మించాలని, రోడ్డును తొలగించి గెడ్డను తవ్వితే వ్యవసాయ భూములకు, కొండల్లో ఉండేటువంటి పోడు వ్యవసాయం, పండ్ల, కూరగాయలు తదితవిధ ఆహార పదార్థాలు మార్కెట్ కు తెచ్చుటకు మార్గం ఉండదని దీంతో మేమంతా నిరాశ్రయులము అవుతామని మా ఆవేదనను అధికారులు, అధికార పార్టీ నాయకులు గుర్తించి, బ్రిడ్జి నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ముక్తకంఠంతో వారంతా వారిని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సరుబుజ్జిలి మండల అధ్యక్షుడు పైడి మురళి మోహన్, ఆమదాలవలస మండల నాయకులు వీరఘట్టపు బాల మురళి, తవిటినాయడు,పూజారి యశ్వంత్ కుమార్, ఆరు గ్రామాల ప్రజలు భూషణం, కోటి, అప్పల నాయుడు, జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలపై చర్చ



**మదనపల్లి (జనస్వరం) :** జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరి ప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరుజిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత, మదనపల్లె జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు, వారి సతీమణి నలిని, మదనపల్లె జనసేనాని టీం అధ్యక్షులు గోపాల కృష్ణ, జనసేన మదనపల్లె మండల కమిటి ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ రెడ్డి, గుణ తదితరులు కలిశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వారితో పలు అంశాలపై చర్చించారు. స్థానిక సమస్యలను వివరించి రాబోయే రోజుల్లో జనసేన పార్టీ తరపున చేయబోయే కార్యక్రమాల గురించి వివరించారు.

## పిల్లలకు పుస్తకాలు పంపిణీ

**విజయవాడ (జనస్వరం) :** వంగవీటి మోహన్ రంగా జయంతి సందర్భంగా శ్రీకృష్ణదేవరాయ కాపు యువసేన ఆధ్వర్యంలో పిల్లలకు పుస్తకాలు అందించారు. బాలవికాస్ ఎడ్యుకేషన్ సొసైటీ పిల్లలకు నోట్ బుక్స్, పెన్సిల్స్, పెన్స్, ఓల్డ్ ఏజ్ హోమ్‌లో పండ్లు పంపిణీ, గవర్నమెంట్ స్కూల్ పిల్లలతో కేక్ కట్ చేశారు.. ఈ కార్యక్రమంలో ప్రేమ్ కుమార్, తుమ్మల మోహన్ కుమార్, గోగిశెట్టి భాస్కర్, గోపికృష్ణ, రమేష్, శేషు, శ్రీనివాస్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న డివైడర్లను తొలగించండి



**విజయనగరం (జనస్వరం) :** స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న డివైడర్లను తొలగించి ప్రజలకు వాహనదారులకు, ట్రాఫిక్ సమస్యలు లేకుండా చేయాలని జనసేన పార్టీ సీనియర్ నాయకులు దంతులూరి రామ చంద్ర రాజు జిల్లా పోలీసు సూపరింటెండెంట్‌ను కోరారు. ఈ విషయంపై సోమవారం ఉదయం జిల్లా పోలీస్ సూపరెండెంట్ దీపిక పాటిల్ నిర్వహించిన స్పందనలో పార్టీ సీనియర్ నాయకులు దంతులూరి రామచంద్ర రాజు, త్యాడ రామకృష్ణారావు(బాలు), అడబాల వెంకటేష్ వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక తోటపాలెం నుండి కాంప్లెక్స్ మీదుగా వచ్చే ప్రజలకు, కాంప్లెక్స్ నుండి తోటపాలెం నకు వెళ్ళే ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కళాశాల విద్యార్థులకు, హాస్పటల్ పనిమీద వెళ్ళే ప్రజలు మరింత ఇబ్బంది పాలు అవుతున్నారని, ట్రాఫిక్ నియంత్రణ కోసం తోటి పాలెం ప్రధాన రహదారికి అడ్డుగా సిమెంట్ దిమ్మల డివైడర్లను ఏర్పాటు చేయడం వలన పగలంతా వాహనాలతో ట్రాఫిక్ నిలిచి ట్రాఫిక్ సమస్యలతో ప్రజలు ఇక్కట్లు పడుతున్నారని వెంటనే ఆ డివైడర్లు తొలగించి ప్రజలకు ట్రాఫిక్ సమస్యలనుండి విముక్తి కలిగించాలని కోరామని, ఈ సందర్భంగా ట్రాఫిక్ సమస్యలపై అక్షరకెరటం తెలుగు దినపత్రికలో ప్రచురితమైన ట్రాఫిక్ సమస్యలు తీరేదెన్నడో అనే కథనంతో కూడిన పత్రికను వినతి పత్రంతో పాటు జతపరచి ఇచ్చామని, ఈ విషయంపై వెంటనే స్పందించినా జిల్లా పోలీస్ సూపరెండెంట్ త్వరలోనే ఈసమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు చెప్పారు.

# పవన్ కళ్యాణ్ ను సీఎం చేస్తాం

### “ఇంటింటా జనసేన”లో జయరాం రెడ్డి




**అనంతపురం, (జనస్వరం) :** జనసేన పార్టీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి ఆధ్వర్యంలో అర్బన్ నియోజకవర్గంలోని రాజీవ్ కాలనీ పంచాయితీ నందు బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు జనసేన పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజలు, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని మద్దతు పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ త్వరలోనే నియోజకవర్గంలో జనసేన జెండా ఎగరవేస్తామని పవన్ కళ్యాణ్ ని ముఖ్యమంత్రిని చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, రాప్తాడు ఇంచార్జి సాకె పవన్ కుమార్, అనంతపురం నగర అధ్యక్షులు పొదిలి బాబు రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి నాగేంద్ర, జిల్లా కార్యదర్శి సంజీవ రాయుడు, చంద్ర, జక్కిరెడ్డి ఆది నారాయణ, ఇంద్ర కిరణ్, జయమ్మ, ఇమామ్ హుస్సేన్, మేదర్ల వెంకటేష్, ప్రధాన కార్యదర్శులు రోళ్ల భాస్కర్, కమటం వెంకటనారాయణ, ఆకుల ప్రసాద్, విశ్వనాథ్, సంపత్, పాలగిరి చరణ్ తేజ, విజయకుమార్, భవాని నగర్ మంజునాథ్, భవాని నగర్ సాయినాథ్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నారీస్వరం

## ఆంధ్రప్రదేశ్ రాజకీయ దూషణల పర్వం

ప్రజాస్వామ్యంలో ప్రశ్నించటం తప్పనిసరి, అదీ అధికారం చేపట్టిన ప్రభుత్వ పనితీరుని సదా పరిశీలిస్తూ తప్పు ఒప్పులపై ప్రతి పక్షంలో ఉన్న రాజకీయ పార్టీలు విమర్శించడం మాములు విషయం. ప్రభుత్వాన్ని నడిపిస్తున్న వారు స్పందించి జవాబు ఇవ్వటం మామూలే.

ఒకప్పుడు రాజకీయాలు అంటే హుందాగా, గౌరవంగా ఉండేవి విమర్శలు, ప్రతి విమర్శలు కూడా పాలసీల గురించి, ప్రభుత్వ విధి విధానాలను గురించే ఉండటం సర్వ సాధారణం. కానీ కొన్నేళ్లుగా రాజకీయాల్లో ఉన్న హుందాతనం గౌరవం తగ్గిపోయాయి విమర్శలకు ప్రతి విమర్శలు విధాన పరమైనవి కాకుండా దారి తప్పి, నీతి తప్పి వ్యక్తిగత జీవితాలపై విమర్శలు చేయటం ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడుతున్న మీడియాను అనుకూలంగా మార్చుకొని తప్పుడు ప్రచారాలు చేయటం అలవాటై పోయింది కొన్ని రాజకీయ పార్టీలకు. అది కాస్తా ఈ దశాబ్దకాలంలో విపరీత ధోరణికి పెరిగిపోయింది. టెక్నాలజీ పెరిగి మీడియా, వెబ్సైట్లు, యూ ట్యూబ్ చానల్స్ పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి డబ్బు కోసం దిగజారిపోయి తప్పుడు ప్రచారాలు చేయటం ఒక ఆనవాయితీగా మార్చుకున్నాయి కొన్ని. అసలు ఇన్ని కోట్లు ఖర్చు చేసి ఎవరినో పెంచి పోషించడం ఎందుకు ? ప్రభుత్వ పనితీరు సక్రమంగా ఉంటే వీటి అవసరం ఏముంది? చేసిన పనిని, తీసుకున్న నిర్ణయాలు ప్రజా సంక్షేమం కొరకు అయినప్పుడు ఎవరినో ఆసరా తీసుకోవాల్సిన అవసరం ఏమున్నది ? అధికారం వేరే వ్యక్తుల చేతికి వెళ్లకూడదు, తమ తప్పులను కప్పిపుచ్చుకునేందుకే ఇలాంటి దొడ్డిదారి విధానాలను పెంచిపోషించారు కొందరు. వాటిని తారా స్థాయికి తీసుకెళ్లిన ఘనత మాత్రం ఈ ప్రభుత్వానిదే. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించిన ప్రతి ఒక్కరి వ్యక్తిగత జీవితాలపై విమర్శలు గుప్పిస్తూ ప్రభుత్వానికి, రాజకీయాలకు సంబంధంలేని వ్యక్తులు బైటికి వస్తుంటారు డైవర్షన్ పాలిటిక్స్ కి పెట్టింది పేరుగా సాగుతోంది. చట్ట సభల్లో మాట్లాడే భాష కావొచ్చు , చేస్తున్న విమర్శలు కావొచ్చు రాజకీయాలంటే సామాన్యుడు జుగుప్సాకరంగా చూసే విధంగా మార్చేశారు. దూషణలు, విమర్శలు వెల్లువెత్తుతున్నా చీమకుట్టినట్లు ఉండదు, నిమ్మకు నీరెత్తినట్లు అయినా ఉండదు. సాక్షాత్తు పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి ఏ సభలోనూ ప్రతి పక్షాల గురించి, వ్యక్తిగత విషయాలు ప్రస్తావన లేకుండా మాట్లాడనప్పుడు ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేస్తుందా? నోటికి హద్దు అదుపు లేకుండా మాట్లాడే వారిని కుల సమీకరణాలు చూసుకుని మరీ మీడియా ముందుకు పంపిస్తూ ఉండటం అలవాటయిపోయింది. అనుకూల మీడియా చేతిలో ఉండటం ఒక వెసులుబాటు అయితే అక్రమార్గనతో సంపాదించిన సొమ్మును అలవోకగా వందల కోట్లు ఖర్చు చేసి ప్రతి పక్ష నేతల వ్యక్తిగత జీవితాలపై తప్పుడు కథనాలు ప్రచురించేలా చేయటం, సామాజిక మాధ్యమాలలో విస్తృతంగా ప్రచారం చేయటం అనే విష సంస్కృతిని పెంచి పోషిస్తున్నారు. ప్రజా సమస్యలు గాలికి వదిలి పనికిరాని విషయాలను చర్చిస్తూ కాలయాపన చేస్తున్నారు.

ఎన్నికలప్పుడు ఇబ్బడిముబ్బడిగా వాగ్దానాలు ఇవ్వటం నామ్ కే వాస్తే కొన్ని పథకాల పేరిట బటన్ నొక్కి డబ్బులు వేస్తే పాలన అనుకొని మురిసిపోతున్నారు. ఎవరు ప్రభుత్వ విధానాలను విమర్శించినా కింద స్థాయి వ్యక్తులు అయితే దాడులు చేయటం,పెద్ద స్థాయి నాయకులైతే వ్యక్తిగత విమర్శల ద్వారా విషయాన్ని పక్క దారి పట్టించడం. ప్రజాస్వామ్యం లో ప్రజల తరుపున ప్రభుత్వాన్ని ప్రశ్నించటమే హక్కుగా ఏర్పడిన రాజకీయ పార్టీ జనసేన ఎప్పుడూ గత, ప్రస్తుత ప్రభుత్వ విధానాలను ప్రశ్నిస్తూనే ఉంది. అప్పుడూ ఇప్పుడూ కూడా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారి వ్యక్తిగత జీవితం పై పైగా మహిళలను వివాదాల్లోకి లాగటం, విమర్శలు చేయడం తప్ప విధి విధానాలపై స్పందించి జవాబు ఇచ్చిన ప్రభుత్వం లేదు. ప్రభుత్వ పాలసీల గురించి, అవినీతి, అక్రమాల గురించి, జరగాల్సిన అభివృద్ధి గురించి, జరుగుతున్న అరాచకాలు గురించి ఆయన ప్రస్తావిస్తూ ప్రశ్నిస్తుంటే ఎప్పుడో ఆయన జీవితంలో జరిగిన పెళ్లిళ్ల ప్రస్తావన తెచ్చి మాట్లాడతారు, అసలు వ్యక్తిగత జీవితానికి వ్యవస్థకు పోలిక ఏంటి ? వివాహ జీవితం విచ్ఛిన్నం అయితే ఇద్దరు వ్యక్తుల సమస్య దానికి రాష్ట్ర భవిష్యత్తుకి రాష్ట్ర అభివృద్ధికి, జరిగే అవినీతి అక్రమాలకు పోలిక ఏంటి ? ప్రభుత్వం సక్రమంగా పని చేస్తుంటే ఒక్కరైనా జవాబు చెప్పే ధైర్యం చేయట్లేదు అంటే అదే అతి పెద్ద ఓటమి.

ఎన్నికల్లో గెలిచాం అధికారం చేపట్టాం మాకు తిరుగులేదు అనుకొనే స్థాయి మారాలి. నైతికత లేని రాజకీయంలో మార్పు రావాలి.

- నారీస్వరం

(మొదటిపేజీ తరువాయి)

## సమగ్ర అధ్యయనం తర్వాతే పొత్తులపై నిర్ణయం

ఈ సమావేశంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్, పీఏసీ సభ్యులు ముత్తా శశిధర్, పితాని బాలకృష్ణ, ప్రధాన కార్య దర్శు లు బొలిశెట్టి సత్య, చిలకం మధుసూదన్ రెడ్డి, బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నాయకులు, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

## రైతులు సాగు నీటి కోసం రోడ్డెక్కే పరిస్థితి తీసుకువచ్చారు

ఎంత వరకు అమలు చేశారు.. ప్రజలకు ఏం చేశారో తెలిసేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలి.

**రైతులకు అండగా...**

రైతుని కాపాడాలని, కష్టాల్లో ఉన్న వారిని నిలబెట్టాలని పవన్ కళ్యాణ్ నిర్ణయించుకున్నారు. అందులో భాగంగానే ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతుల కుటుంబాలకు అండగా నిలిచారు. ఆర్టీఐ ద్వారా లెక్కలు తెప్పించుకుంటూ జగన్ ముఖ్యమంత్రి అయ్యాక 3 వేల మంది కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని లెక్కలు చూసి విస్తుపోయాం. పవన్ కళ్యాణ్ అందరికంటే ముందుగా స్పందించి ప్రతి కుటుంబాన్ని ఆదుకోవాలన్న సంకల్పంతో తనవంతు రూ.5 కోట్ల విరాళం అందించారు. ప్రకాశం జిల్లా, పర్చూరులో 74 మంది రైతు కుటుంబాలకు అండగా నిలిచేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నల్లమడ రైతు సంఘం ఆధ్వర్యంలో గుంటూరు ఛానల్ పొడిగింపు అంశంపై వినతి పత్రం అందచేశారు.

**పవన్ కళ్యాణ్ అండగా ఉంటారని చెప్పేందుకే...**

ఈ ప్రభుత్వం కేవలం ప్రకటనలకు పరిమితమవుతోంది తప్ప రైతులు కష్టాల్లో ఉన్నారని తెలిసి కూడా స్పందన లేదు. నల్లమడ రైతు సంఘం తరఫున డాక్టర్ రాజమోహన్ స్పందనలో ఎన్నోసార్లు అర్జీలు సమర్పించారు. గుంటూరు ఛానల్ పొడిగించే క్రమంలో 128. ఎకరాల భూ సేకరణ కోసం డబ్బు చెల్లించకపోతే ఏం చేస్తోంది ఈ ప్రభుత్వం. ఆయా గ్రామాల్లో ప్రజలు తాగు నీరు, సాగు నీటి కోసం ఎదురు చూస్తున్నారు. ఏ ప్రాంతానికి వెళ్లినా ఇదే సమస్య. చేతకాని ప్రభుత్వం, పులిచింతల గేటు విరిగి రెండేళ్లు పూర్తికావస్తున్నా ఇప్పటికీ పూర్తి స్థాయిలో మరమ్మతులకు నోచుకోని దుస్థితి. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. గుంటూరు కలెక్టరేట్ ఎదుట రైతులు ధర్నా చేస్తున్న విషయం తెలిసి ఖచ్చితంగా ఈ పోరాటానికి పవన్ కళ్యాణ్ అండగా ఉంటారని చెప్పేందుకే సంఘీభావం తెలియచేస్తున్నాం. రైతులు నాలుగు దశాబ్దాలుగా అర్జీలు పెట్టి పెట్టి అలసిపోయారు.

**జనసేన మీ వెంట ఉంటుంది.**

ఎన్నికల ముందు ముద్దులు పెట్టుకుంటూ చేసిన పాదయాత్రలో పర్చూరు పరిసరాల్లో నిర్వహించిన సభల్లో ఇదే ముఖ్యమంత్రి మాటిచ్చారు. ఈ రోజున కర్నూలు జిల్లాలో రైతులకు భరోసా ఇస్తున్నా మంటూ కార్యక్రమం ఏర్పాటు చేశారు. క్షేత్ర స్థాయిలో చూస్తే రైతుకి ఎలాంటి భరోసా కల్పించడం లేదు. గుంటూరు ఛానల్ ద్వారా నీరందించే ప్రయత్నాలు ముందుకు సాగడం లేదు. తెనాలి నియోజకవర్గం ఖాజీపేటలో అధికారులు, ప్రభుత్వం నుంచి స్పందన లేని పరిస్థితుల్లో రైతులే డబ్బు పోగేసుకుని కాలువలు బాగు చేయించుకున్నారు. చింతపల్లిపాడు గ్రామంలో కనీసం కాలువలకు మరమ్మతులు లేవని మహిళా రైతులు చెబుతున్నారు. కాలువలకు మరమ్మత్తులు చేయలేని ఈ ప్రభుత్వం వర్షాలు వచ్చే సమయానికి నిధులు కేటాయించామంటూ కబుర్లు చెబుతారు. 50 వేల ఎకరాలకు సాగు నీరు: అందించే గుంటూరు ఛానల్ పర్చూరు వరకు పొడిగించాలి. ఇది ఎన్నికల కోసం ఇచ్చే హామీ కాదు. స్పందించే మనసులేని ముఖ్యమంత్రి. ఆ పార్టీ ప్రజా ప్రతినిధులు స్వార్ధపూరిత ఆలోచనలతో ముందుకు వెళ్తున్నారు. రూ.3 లక్షల కోట్లు సంక్షేమం కోసం చేశామని చెబుతున్నారు. మీరు చేసిన సంక్షేమం ఎవరికీ ఉపయోగపడింది. మనకి సాగర్, పులిచింతల, ప్రకాశం బ్యారేజ్ రూపంలో వనరులు ఉన్నా నీరు లేదు. జనసేన పార్టీ మీ వెంట ఉంటుంది. జనసేన ప్రభుత్వం రైతులకు అండగా నిలబడుతుంది. నల్లమడ రైతు సంఘం నిర్వహిస్తున్న ఈ కార్యక్రక్రమాన్ని గ్రామ స్థాయిలో ప్రజలకు తెలియచేయ ండి.. ఈ ప్రభుత్వ పాలనలో ప్రజలకు ఏ స్థాయిలో నష్టం జరుగుతోంది.. నీటిపారుదల శాఖకు కేటాయించిన నిధులు ఎందుకు ఖర్చు చేయడం లేదు? తెలియచేయాల్సిన బాధ్యత వైసీపీ ప్రభుత్వానికి ఉంది. గుంటూరు చానల్ సమస్య పరిష్కారానికి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో అండగా నిలుస్తామ"ని అన్నారు. అనంతరం సీపీఎస్ రద్దు చేసి పాత ఫించన్ విధానం అమలు చేయలని కోరుతూ ప్రభుత్వ ఉద్యోగులు చేస్తున్న పోరాట శిబిరం వద్దకు వెళ్లి నాదెండ్ల మనోహర్ సంఘీభావం తెలిపారు. సీపీఎస్ రద్దు హామీకి జనసేన పార్టీ కట్టుబడి ఉంటుందని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, కార్యక్రమాల నిర్వహణ విభాగం కన్వీనర్ కళ్యాణం శివశ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శులు సయ్యద్ జిలానీ, నయూబ్ కమాల్, గుంటూరు నగర అధ్యక్షులు నేరెళ్ల సురేష్, గుంటూరు జిల్లా కార్యవర్గం, మండల కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారు.

# పాలించే వారే నీతి తప్పి మాట్లాడితే ఎలా?

- పిల్లల సభలో సీఎం మాట్లాడిన మాటలు దారుణం
- సీఎం దిగజారుడు మాటలే వైసీపీ వాళ్లకు, వైసీపీ పెంపుడు వెబ్ సైట్లకు రూట్ మ్యాప్
- పవన్ కళ్యాణ్ వ్యక్తిగత జీవితం గుర్తించి ప్రస్తావన నీచం
- వైసీపీ సోషల్ మీడియా పోస్టులపై చర్యలు తీసుకోవాలి
- డీజీపీ కార్యాలయం వద్ద జనసేన వీర మహిళల ధర్నా



**మంగళగిరి, (జనస్వరం) :** రాష్ట్రాన్ని పాలించే నాయకుడు పాలసీల మీద సమాధానం చెప్పలేక వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నాడు. పిల్లలకు నీతులు చెప్పాల్సిన ప్రజా కార్యక్రమంలో కుటుంబంలో మహిళల గురించి, వివాహాల గురించి మాట్లాడుతున్నాడు. వైసీపీ నాయకుడే ఇలా తయారైతే, ఆ పార్టీ కార్యకర్తలు ఆ దరిద్రపు మాటలనే తీసుకొని మరింత రెచ్చిపోతున్నారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వ్యక్తిగత జీవితాన్ని, ఆయన ఇంట్లోని వారిపై దూషణలకు దిగుతున్నారు. దీనిపై జనసేన వీర మహిళలుగా పార్టీ సిద్ధాంతాలను అనుసరించి, ప్రజాస్వామ్య పద్ధతిలోనే న్యాయపరంగా పోరాడుతామని జనసేన పార్టీ వీర మహిళలు గర్జించారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వివాహాలపై వైసీపీ నాయకులు, కార్యకర్తలు సోషల్ మీడియాలో అసభ్యంగా పెట్టిన పోస్టులు, దూషణలపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ జనసేన పార్టీ వీర మహిళా విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం డీజీపీ కార్యాలయం ఎదుట నిరసనకు దిగారు.

**వినతి పత్రం తీసుకొనేందుకు సుముఖత చూపని డీజీపీ**

డీజీపీ కార్యాలయానికి సమీపంలోనే జనసేన వీర మహిళలను పోలీసులు రోడ్డుపైనే అడ్డుకున్నారు. ఈ సందర్భంగా జనసేన వీర మహిళా విభాగం నేతలు, పోలీసుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. డీజీపీకి వినతిపత్రం సమర్పించేందుకు తమను అనుమతించాలని వీర మహిళలు పట్టుబట్టగా, కార్యాలయంలోకి అనుమతించబోమంటూ పోలీసులు బ్యారికేడ్లు అడ్డు పెట్టారు. దీంతో వీర మహిళలంతా రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగారు. పవన్ కళ్యాణ్‌పై దుష్ప్రచారం చేస్తున్న వర్రా రవీంద్రారెడ్డి, వైసీపీ పెయిడ్ ఆర్టిస్టులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ పెద్ద పెట్టున నినదించారు. సుమారు గంటన్నర పాటు వీర మహిళలు రోడ్డుపై బైఠాయించడంతో పోలీసులు 10 మందిని డీజీపీ కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చేందుకు అనుమతిచ్చారు. కార్యాలయం లోపల కూడా వీర మహిళల నుంచి డీజీపీ నేరుగా వినతి పత్రం తీసుకునేందుకు ఒప్పుకోలేదు. డీజీపీ తీరు పట్ల వీర మహిళా విభాగం నేతలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్టీ ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి, రాష్ట్ర కార్యదర్శి గంటా స్వరూప, వీర మహిళా విభాగం నేతలు రావి సౌజన్య, మల్లెపు విజయలక్ష్మి, పోతిరెడ్డి అనిత, బిట్రగుంట మల్లిక, మెదీనా, రావి రమాదేవి, బడే కోమలి, శివ పార్వతి, సోమరౌతు అనురాధ, ఆసియా, తిరుపతి అనూష, సాయి చైతన్య తదితరులు డీజీపీ కార్యాలయానికి వినతినపత్రం సమర్పించిన వారిలో ఉన్నారు. ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాలు, విజయవాడ, గుంటూరు సిటీలకు చెందిన వీర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**మంగళగిరి టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు**

జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌ని అసభ్య పదజాలంతో దూషిస్తూ వైసీపీ పెయిడ్ ఆర్టిస్టు, వైఎస్ కుటుంబ సన్నిహితుడు వర్రా రవీంద్రారెడ్డి సోషల్ మీడియా వేదికగా చేస్తున్న పోస్టులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతూ జనసేన వీర మహిళా విభాగం నేతలు, పార్టీ నాయకులు మంగళగిరి పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పవన్ కళ్యాణ్‌తో పాటు మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం, అవమానపర్చే విధంగా పోస్టులు పెడుతున్న అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. సైబర్ క్రైమ్ యాక్ట్ కింద అతని ట్విట్టర్ ఖాతాను వెంటనే సస్పెండ్ చేయాలని, వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని మంగళగిరి పట్టణ సీఐ బి.అంకమరావు హామీ ఇచ్చారు.

**పాలసీల మీద మాట్లాడండి**

**– జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి.**

జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వైసీపీ ప్రభుత్వ పాలసీల మీద మాట్లాడుతున్నారు. ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి సత్తా ఉంటే పాలసీల మీద సమాధానం చెప్పాలి. వైసీపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల మీద సమాధానం చెప్పాలి. పవన్ కళ్యాణ్ సూటిగా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుంటే ఆయన వ్యక్తిగత జీవితం గురించి ముఖ్యమంత్రి మాట్లాడడం సిగ్గుచేటు. సీఎం జగన్ రెడ్డి ఇంట్లోనూ ఆడవాళ్లు ఉన్నారు అన్న సంగతి మరిచిపోయి, ఆయన హెూదాను పక్కనపెట్టి పవన్ కళ్యాణ్‌ని విమర్శించడం హేయం. దీనిపై జనసేన పార్టీ తరపున న్యాయపరంగా పోరాడుతాం..

**వారాహి విజయయాత్ర విజయవంతం తట్టుకోలేక అక్కసు – రాష్ట్ర కార్యదర్శి గంటా స్వరూప**

వారాహి యాత్ర విజయవంతం కావడం వైసీపీ నాయకులకు కంటి మీద కునుకు లేకుండా చేసింది. అనుకున్న దానికంటే ఎక్కువగా ప్రజా స్పందన చూసి వైసీపీ నాయకులు పవన్ కళ్యాణ్‌పై వ్యక్తిగత దాడికి దిగుతున్నారు. పెయిడ్ చానళ్లు, బిబి యూట్యూబ్ ఛానళ్లలో వ్యక్తిగత జీవితాల గురించి ఇష్టానుసారం మాట్లాడటం అత్యంత దారుణం. ముఖ్యమంత్రి దిగజారి మాట్లాడుతుంటే ఆయన పార్టీ కార్యకర్తలు, పెంపుడు వెబ్ సైట్లు కూడా ఆ మాటల్ని రూట్ మ్యాప్ గా తీసుకుంటున్నాయి. ప్రతి ఒక్కరి ఇళ్లలోనూ మహిళలు ఉంటారు. వారిని వ్యక్తిగత దూషణలకు ఉపయోగించడం వైసీపీ నాయకుల నైజంగా మారింది.

**రాష్ట్రాన్ని పాలించే వ్యక్తి దిగజారాడు**

**– వీర మహిళ విభాగం ప్రాంతీయ కోఆర్డినేటర్ రావి సౌజన్య**

కురుపాం వెళ్లి అమ్మఒడి డబ్బులను జమ చేసే సభలోనే పిల్లల ముందు ఈ ముఖ్యమంత్రి దిగజారి మాట్లాడారు. ఎదుటి వారి: వ్యక్తిగత జీవితాల గురించి పిల్లల ముందు మాట్లాడటానికి సిగ్గు ఉండాలి. రాష్ట్రానికి పెద్దగా ఉండాల్సిన వ్యక్తే అలా మాట్లాడితే వాళ్ల కార్యకర్తలు ఇంకెలా మాట్లాడుతున్నారో ప్రజలు గమనిస్తున్నారు. ప్రజా సమస్యల మీద, ప్రభుత్వ విధానాల మీద పవన్ కళ్యాణ్ అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేకనే ఈ ప్రభుత్వం భయపడుతోంది. ఇంట్లోని వారిని రాజకీయాల్లోకి లాగుతోంది. ప్రతి విషయాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు.

### వారాహి విజయ యాత్ర

## "రెండో దశ" విజయవంతం కావాలి

### పోస్టర్ ఆవిష్కరించిన పోతిన మహేష్

**విజయవాడ, (జనస్వరం) :** జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జ్, విజయవాడ నగర అధ్యక్షులు, రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్ పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఏలూరు నుంచి చేపట్టిన వారాహి యాత్ర విజయవంతం కావాలని నాయకులు గురువు మదన్ కుమార్, రాజు ఆధ్వర్యంలో ఆటో స్టిక్కర్లను విడుదల చేశారు. అనంతరం నెహ్రూ బొమ్మ సెంటర్ వద్ద నుండి ఆటో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలమూరి మల్లేశ్వరరావు, రెడ్డిపల్లి గంగాధర్, షేక్ అమిర్ భాష, పొట్నూరి శ్రీనివాసరావు, పాలేటి మోహన్ రావు, పులిచేరి. రమేష్ బండి శ్రీను తదితరులు పాల్గొన్నారు.




## జనసేన పార్టీ క్రియాశీలక సభ్యునికి చిల్లపల్లి పరామర్శ



**మంగళగిరి, (జనస్వరం) :** తాడేపల్లి మండలం, చిర్రావూరు గ్రామానికి చెం దిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు మక్కె గోపినాథ్ రోడ్డు ప్రమాదంలో గాయపడి మణిపాల్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు దృష్టికి రావ డంతో శనివారం మణిపాల్ హాస్పిటల్ లో ఆయనను పరామర్శించారు. అలాగే చికిత్సకు సంబంధిత వైద్యులతో మాట్లాడి మక్కె గోపినాథ్ ఆరోగ్య స్థితిని తెలుసుకొని వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులతో మాట్లాడారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను కలిసి పార్టీ పెద్దలతో మాట్లాడి క్రియాశీలక సభ్యత్వం కు సంబంధించిన ప్రమాద ఇన్సూరెన్స్ ను త్వరగా వచ్చేలా చూస్తామని, జనసేన పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మక్కె గోపినాథ్ కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బేతపూడి విజయ్ శేఖర్, చేనేత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్వతం మధు, గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి బడే కోమలి, మంగళగిరి నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు దాసరి శివ నాగేంద్రం, తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరావు, చిర్రావూరు గ్రామ అధ్యక్షులు అంకం కాళీ కృష్ణ, మంగళగిరి మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ లేళ్ళ సాయి నందన్ తదితరులు పాల్గొన్నారు.

## "రెండో దశ" వారాహి విజయ యాత్రను విజయవంతం చేయండి

**– నగరికల్లు మండల ఉపాధ్యక్షుడు సయ్యద్ నాగుర్ వలి**

**నగరికల్లు, జూలై 8 (నవభూమి) :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చేపట్టిన రెండో దశ జనసేన పార్టీ వారాహి విజయయాత్ర ను జయప్రదం చేయాలని నగరికల్లు మండల ఉపాధ్యక్షుడు సయ్యద్ నాగుర్ వలి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారాహి విజయయాత్ర ఈనెల 9 నుంచి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఏలూరులో మొదలవుతుందని, సందర్భంగా అదే రోజు సాయంత్రం ఏలూరులో బహిరంగ సభ జరగనున్నట్లు తెలిపారు. జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు వీర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

# పవన్ కళ్యాణ్‌ని విమర్శించే అర్హత మీకు ఉందా ??



**ఏలూరు (జనస్వరం) :** నియోజకవర్గంలో అధికార పార్టీకి సంబంధించి కొంతమంది బానిస జీవితాన్ని అనుభవిస్తున్నారు.. వాళ్లు కళ్ళు తెరిచి పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధి కోసం ఏం పనులు చేస్తున్నారనేది తెలుసుకోవాలని ఆ తర్వాతే మీరు ప్రెస్ మీట్‌లు పెట్టి మాట్లాడాలని అంతేగాని ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్ చదివి పవన్ కళ్యాణ్ మీద లేనిపోని ఆరోపణలు చేయడం సరైన విధానం కాదని అలాగే రాష్ట్రంలో 3000 మంది కౌలు రైతులు ఆత్మహత్య చేసుకుంటే సొంత కష్టార్జితంతో 30 కోట్ల రూపాయలను కుటుంబానికి లక్ష రూపాయలు చొప్పున ఇచ్చిన ఘనత ఒక పవన్ కళ్యాణ్‌కి చెందింది.. అటువంటి వ్యక్తిని మీరు ఈరోజు రాష్ట్రంలో ప్రజలకు ఉపయోగపడే ఏ పనులు చేశారని చెప్పి ప్రశ్నించడం హాస్యాస్పదంగా ఉన్నదని అలాగే పవన్ కళ్యాణ్ జగన్మోహన్ రెడ్డి వెంట్రుక కూడా పీకలేరు అనే వ్యాఖ్య చేసిన మీకు మీ ప్రభుత్వం 2024లో బోడి గుండు అయిపోయే పరిస్థితికి వస్తుందని నగర అధ్యక్షుడు నగిరెడ్డి కాశీ నరేష్ విమర్శించారు. బీసీలకు జగన్ ప్రభుత్వం ఉద్ధరించింది ఏమీ లేదని కేవలం పదవులు ఇచ్చి వాళ్ళ హక్కులను జగన్మోహన్ రెడ్డి కాళ్ళ కింద పెట్టుకోవడం బీసీలకు సరైన న్యాయం అందిందా అని వైసిపి నాయకులను సూటిగా ప్రశ్నిస్తున్నాం.. అలాగే రాష్ట్రంలో ఏ మూలకి వెళ్లిన అరాచకాలు, దౌర్జన్యాలు, అక్రమాలు, ఇసుక ధంధాలు, భూ దందాలు వంటివి వైసిపి ప్రభుత్వంలో విపరీతంగా జరుగుతున్నవి.. ప్రజలు వీటన్నిటికీ స్వస్తి చెప్పాలని ఒక నిర్ణయానికి వచ్చి 2024లో పవన్ కళ్యాణ్‌ని ముఖ్యమంత్రిగా చేయాలని అనుకుంటున్నారు.. దానికి మేమంతా కూడా సంసిద్ధంగా ఉన్నాం.. మీరు ఇంకోసారి పవన్ కళ్యాణ్‌పై అవాకలు చవాకులు పేలుతే ఊరుకునేది లేదని ఘాటుగా హెచ్చరించిన మండల అధ్యక్షులు వీరంకీ పండు.. ఈ కార్యక్రమంలో నగర ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్‌ప్రెసిడెంట్ దోసపర్తి రాజు, అధికార ప్రతినిధి అల్లు సాయి చరణ్, కార్యదర్శులు బొండా రాము, బొత్స మధు, పసుపులేటి దినేష్, కందుకూరి ఈశ్వరరావు పాల్గొన్నారు.

## భారీ జనసమూహంతో లోకం మాధవి నిరసన ర్యాలీ



**నెల్లిమర్ల (జనస్వరం) :** నియోజకవర్గంలోని నెల్లిమర్ల మండలంలో నెల్లిమర్ల జనసేన నియోజకవర్గ నాయకురాలు అయిన లోకం మాధవి ఆధ్వర్యంలో నెల్లిమర్ల మిమ్స్ హాస్పిటల్ నుండి మొదలుకొని మోహిదా జంక్షన్ వరకు నెల్లిమర్ల నియోజకవర్గంలోని ప్రజలు నాలుగు ఏళ్లగా ఎదుర్కొంటున్న సమస్యలపై భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో నాలుగు మండలాలకు చెందిన జన సైనికులు వీర మహిళలు, పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా నాలుగేళ్లగా ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు అయిన మద్యపాన నిషేధం, భోగాపురం మండలంలోని పరిష్కారానికి నోచుకోని బట్టి కాలువ సమస్య, గత ఏడాది నుండి పరిష్కారం కానీ ముంజేరు సిద్ధార్థ కాలనీ మురికి నీటి సమస్య, పరిష్కారానికి నోచుకోని చోడిపిల్లి పేట రహదారి సమస్య, చాకివలస గ్రామ ప్రజల ఫ్లోరైడ్ సమస్య, ముక్కాం ప్రజల తాగునీటి సమస్య, భోగాపురం మండలం రామచంద్ర పేట గ్రామంలో యదేచ్ఛగా సాగుతున్న మైనింగ్ మాఫియా, ఆర్ అండ్ ఆర్ జరిగిన అవకతవకలతో ఇబ్బంది పడుతున్న భోగాపురం భూ నిర్వాసితుల సమస్య, చేపల కంచర గ్రామంలోని ఇళ్ల పట్టాల కంపెనీలో అవకతవకలు, ఫార్మా కంపెనీల వ్యర్థల వల్ల నాశనమవుతున్న మత్స్య సంపద, వాగ్దానాలకే పరిమితమైన జట్టి నిర్మాణం, గుణుపూరుపేట డంపింగ్ యార్డ్ సమస్య, రామతీర్థ సాగర్ ప్రాజెక్టు ఇలా మొదలగు సమస్యల పరిష్కారమే ధ్యేయంగా మొదలు పెట్టినటువంటి ఈ నిరసన ర్యాలీకి సామాన్య ప్రజల నుండి మంచి స్పందన లభించింది.

## చిలకం మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో సేవ్ ధర్మవరం

**ధర్మవరం (జనస్వరం) :** నియోజకవర్గం జనసేన పార్టీ ఆధ్వర్యంలో 1, 2వ వార్డ్స్ శాంతి నగర్‌లో నిర్వహిస్తూ మైనారిటీ సోదరుల, చేనేత కార్మికుల, భవన కార్మికుల కష్టాలు తెలుసుకుని తప్పకుండా జనసేన పార్టీ అధికారంలోకి వస్తే వారికి న్యాయం చేస్తామని అలాగే యువత భవిష్యత్తుకు, బడుగు బలహీన వర్గాలకు, చేనేతలకు, మైనారిటీ సోదరులకు అండగా నిలబడతామని అలాగే ధర్మవరంలో జరుగుతున్న దోపిడీలు దౌర్జన్యాల గురించి తెలుసుకుని భవిష్యత్తులో ధర్మవరంలో ఎలాంటి దౌర్జన్యాలు, రౌడీయిజాలు లేకుండా ధర్మవరాన్ని కాపాడుకునే బాధ్యతను జనసేన పార్టీ తీసుకుంటుందని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన రెడ్డి ప్రజలకు తెలియజేశారు.



## బాధితులకు డాక్టర్ కందుల నాగరాజు చేయూత



**విశాఖపట్నం (జనస్వరం) :** జీవీఎంసీ 41వ వార్డు జ్ఞానాపురంలో షార్ట్ సర్క్యూట్ వల్ల రెండు ఇళ్లల్లో ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఎలక్ట్రికల్ వస్తువులు ఇతర సామాన్లు దగ్ధమయ్యాయి. సమాచారం తెలుసుకున్న విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన నాయకులు, 32 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు వెంటనే స్పందించి అక్కడికి చేరుకున్నారు. షార్ట్ సర్క్యూట్ వల్ల దెబ్బతిన్న ఇళ్లకు సంబంధించిన మరియా, జ్యోతి కుటుంబాలకు ఫ్యాన్లు ట్యూబ్ లైట్లు అందజేశారు. ఆయన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పవనన్న ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా ఆ ప్రాంతాన్ని సందర్శించి వారికి అండగా నిలిచారు. అలాగే అదే వార్డులో పుష్పవతి అయిన లలిత అనే అమ్మాయికి పట్టు బట్టలు, వెండి పట్టీలు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ ఒక మంచి లక్ష్యంతో కొనసాగిస్తున్న పవనన్న ప్రజా బాట కార్యక్రమం 70వ రోజుకు చేరుకుందని చెప్పారు. ఈ 70 రోజులలో దక్షిణ నియోజకవర్గంలోని సుమారుగా అన్ని వార్డులలో పర్యటించడం జరిగిందన్నారు. ప్రజల నుంచి నేరుగా సమస్యలను అడిగి తెలుసుకున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎంతోమందికి తన పరిధి మేరకు సహాయం చేసినట్లు చెప్పారు. పవనన్న ప్రజా బాట కార్యక్రమం కొనసాగుతుందని పేర్కొన్నారు. ఎప్పుడు ఎవరికి ఏ సహాయం కావలసి వచ్చిన తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన సైనికులు, వీర మహిళలు అంతొనీ, అనిల్, రామారావు, అప్పారావు, శ్రీను, సూరి, మనోహర్, మని, లలిత, జానకి, మంగ, రాజేశ్వరి, సునీత, దుర్గ, కుమారి, దక్షిణ నియోజకవర్గం యువ నాయకులు కందుల కేదార్నాథ్, కందుల బద్రీనాథ్ పాల్గొన్నారు.

## కృష్ణం పాలెం యువతకు క్రికెట్ కిట్ అందజేత



**మాడుగుల (జనస్వరం) :** మండలంలో ఉన్న కృష్ణం పాలెం పంచాయతీ యువతకు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు రాయిపురెడ్డి కృష్ణ ఒక క్రికెట్ కిట్‌ను అందజేశారు. గతంలో ఇక్కడను యువతకు వాలీబాల్ కిట్ స్పాన్సర్ చేసిన సమయంలో క్రికెట్ కిట్‌ను యువత కోరింది. దాన్ని దృష్టిలో పెట్టుకొని క్రికెట్ ను తీసుకెళ్లి జనసేన నాయకులు రాజారెడ్డి మరియు మహేష్ చేతుల మీదుగా యువతకు అందజేశారు. వారు మాట్లాడుతూ ఒక యువకుడిగా సాటి యువకులకు క్రీడా పరికరాలు ఇవ్వడంలో తనకు చాలా ఆనందంగా అనిపిస్తుందని, అందుకే ఏ పంచాయతీలో కిట్స్ అడిగిన సరే తగిన సమయంలో వెంటనే వారికి కిట్స్ అందజేయడంలో ముందుంటున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణంపాలెం పంచాయతీ జనసైనికులు పాల్గొన్నారు.

## సరైన గిట్టుబాటు ధర లేక రైతుల ఇబ్బందులు



**సర్వేపల్లి (జనస్వరం) :** జనం కోసం జనసేన కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వ నిరంకుశ పాలన, అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను వివరిస్తూ జనసేన పార్టీ సిద్ధాంతాలను తెలియజేశారు. బొబ్బేపల్లి సురేష్ నాయుడు మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గంలోని పొదలకూరు మండలంలో ఎక్కువ శాతం నిమ్మ పండించే రైతులు అయితే నిమ్మ రైతులందరూ కూడా సరైన గిట్టుబాటు ధర లేక ఎంతో ఇబ్బందులు పడుతున్నారు. వైసీపీ ప్రభుత్వం, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి రైతులను అన్ని విధాలు ఆదుకుంటున్నారు. అన్ని పంటలు పండించిన దానికి గిట్టుబాటు ధర అందిస్తున్నామని మాటలతో మభ్యపెడుతూ, వాగ్దానాలు చేస్తున్నారే తప్ప రైతులను నట్టేట ముంచుతున్నారు. మరి మంత్రి సొంత మండలంలోని రైతులు గిట్టుబాటు ధరలు లేక అల్లాడిపోతున్నారు. ఈ విషయం ఆయనకు తెలియదా ప్రభుత్వాన్ని చేతులు జోడించి ఒక్కటే కోరుతున్నాను. రైతులను ఆదుకోండి. రాబోయేది జనసేన ప్రభుత్వమే, కాబోయే సీఎం పవన్ కళ్యాణ్ రైతులకు అండగా ఉండేది జనసేన పార్టీ మాత్రమే. ఈ కార్యక్రమంలో మండల అధయక్షుడు అనిల్, స్థానిక నాయకులు సంజు, శ్రీహరి, ఖాజా ,వంశి, పవన్, కార్తీక్, పవన్, జాన్, ప్రసాద్, వేణు, వంశీ, సురేష్, అశోక్, కల్యాణ్, హరి, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన రోడ్డు నిర్మించాలి

### ఏఈకి వివరాలు తెలియజేస్తున్న జనసేన మురళి



**అనంతగిరి (జనస్వరం) :** బొర్ర రైల్వే గేట్ నుండి దిగువ శోభా వరకు నిర్మిస్తున్న తారు రోడ్డు నాణ్యత లోపంపై జనసేన మురళి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు విచ్చేసిన ఏఈకి రోడ్డు నిర్మాణంలో జరిగిన అవకతవకలు, గుత్తేదారులు వ్యవహరించిన తీరు తదితర అంశాలు వివరించారు. నాణ్యమైన తారు రోడ్డు నిర్మించాలని లేని యెడల నాణ్యమైన రోడ్డు నిర్మాణం జరిగే వరకు శాఖ పరమైన చర్యలు తీసుకునేంత వరకు న్యాయ పోరాటం చేస్తామని మురళి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సొంటరి కుమార్, సాగర ప్రసాద్, వార్డ్ నెంబర్ పూజారి లక్ష్మణరావు, కేత మోహన్, పొట్టంగి రాజు, చెట్టి శాంతి రాజు, కేత ప్రదీప్, సాగర్, అనిల్ కుమార్, సాగర్, కిరణ్, పాంగి దాసు తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జనసేన పోరాట ఫలితంగా రోడ్డు మరమత్తు పనులు



**గుంతకల్ (జనస్వరం) :** పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ పరిధిలోని 5 నెలలుగా ప్రజలు ఇబ్బంది పడుతున్న పైప్ లైన్ గుంతను పూడ్చాలని జనసేన పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సోఫియా కాలనీ ప్రజల మద్దతుతో నిరసన వ్యక్తం చేశారు. ప్రత్యామ్నాయ ఏర్పాటు అయినా చేయాలని జనసేన నాయకులు డిమాండ్ చేయగా అధికారులు వెంటనే స్పందించి ప్రజా ఆరోగ్య శాఖ సిబ్బందితో వెం టనే ఆ ప్రాంతానికి జెసిబితో వచ్చి ప్రజలు నిత్యం తిరుగుతున్నటువంటి రహ దారి మార్గాన్ని తాత్కాలికంగా తిరగడానికి బాగు చేయడం జరిగింది. అక్కడ నివాసమున్నటువంటి స్థానిక ప్రజలు జనసేన పార్టీ నాయకులకు అభినందన లు తెలియజేశారు. మంచి పని చేశారు ఐదు నెలలుగా ఇబ్బంది పడుతున్నా మని అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న వినలేదు. మీరు అధికారంలో లేకున్నా అధికారులకు చురకులు అంటించి వారి బాధ్యతలను గుర్తు చేయడం తో వెంటనే తాత్కాలిక రహదారిని ఏర్పాటు చేశారని ప్రజలు అంతులేని ఆనందాన్ని వ్యక్తం చేశారు. గుంతకల్ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకు డు వాసగిరి మణికంఠ ప్రజలతో మాట్లాడుతూ మా నాయకుడు జనసేనాని ఒకటే చెప్పారు. ఎక్కడ సమస్య ఉంటే అక్కడ పరిష్కారం దిశగా జనసేన పార్టీ ప్రజలకు నిత్యం అండగా ఉంటుందని ప్రజలు కూడా ప్రశ్నించే తత్వాన్ని అలవ ర్చుకోవాలని అలాగే నీతి నిజాయితీ కలిగినటువంటి జనసేన పార్టీ యువ నాయకత్వానికి భవిష్యత్తులో అందరూ మద్దతుగా ఉండాలని కోరారు.

## జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్యకి నివాళులు



**విజయవాడ, (జనస్వరం) :** 46వ డివిజన్ అధ్యక్షులు షేక్ షర్మిల అమీర్ భాషల ఆధ్వర్యంలో మిల్క్ పాల ఫ్యాక్టరీ వద్ద స్వాతంత్ర్య సమర యోధుడు, భారతదేశ జాతీయ పతాక రూప కర్త. పింగళి వెంకయ్య వర్ధంతి కార్యక్ర మంలో జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి, పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్ పాల్గొని పింగళి వెం కయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ భారత జాతీయ పతాకమైన త్రివర్ణ పతాకాన్ని రూపొందించిన చారిత్రాత్మక సృష్టికర్తగానే కాకుండా తన జీవితంలో ఉపాధ్యాయుడిగా, రచయితగా, వ్యవసాయవేత్తగా, భాషావేత్తగా పనిచేశారని, ఎప్పుడూ సుల భమైన జీవితాన్ని గడపలేదని, భారతదేశం ఐకానిక్ జాతీయ జెండా రూపకర్త అయినప్పటికీ, వెంకయ్య తన ప్రతిష్టను ఎప్పుడూ క్యాష్ చేసుకోలేదని కష్టత రమైన జీవితాన్ని గడిపారని, ఇప్పటి నాయకులు ఆయన ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గోపిశెట్టి వెంకన్న, బేవర లోకేష్, బుద్దన ప్రసాద్, వడ్డాది రాజేష్, మరుపిల్ల రాజు ఎస్ డి కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

## కోనసాగుతున్న జనం కోసమే జనసేన పాదయాత్ర

**మదనపల్లి (జనస్వరం) :** మై ఫోర్స్ మహేష్ 85 రోజులుగా బికేపల్లిలో ఇంటి ఇంటికి పాదయాత్రగా వెళ్లి వాళ్ళ సమస్యలు వాళ్ల బాగోగులు తెలుసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా చంద్ర కాలనీలో 85వ రోజు జనం కోసమే జనసేన పాదయాత్ర కొనసాగించారు. ఓ అంగవికలుడు ఈ వైఎస్సార్ ప్రభుత్వంలో ఎన్నిసార్లు గ్రామ వాలంటీర్లు, గ్రామ సచివాలయాలు చుట్టూ తిరిగిన తమకు "వైయస్సార్ పెన్షన్" గాని, "వైయస్సార్ ఇల్లు" గాని కేటాయించలేదని వాపోయాడు. తనకు బాసటగా నిలిచి ఇల్లు పెన్షన్ వచ్చేవరకు జనసేన తరఫున పోరాటం చేస్తామని తెలియచేస్తున్నానని మై ఫోర్స్ మహేష్ తెలిపారు.



## అత్యం క్వారీ ఆగడాలను అరికట్టండి : జనసేన పార్టీ నాయకులు



**పార్వతీపురం (జనస్వరం) :** పార్వతీపురం సమీపంలోని కొంకిడివరం, పెదగుడబ పరిసరాల్లో ఉన్న అత్యంత వారి ఆగడాలను అరికట్టాలని కొంకిడివరం సర్పంచ్ అల్లు అప్పలనాయుడు జనసేన పార్టీ కార్యనిర్వాహణ రాష్ట్ర కార్యదర్శి బాబు పాలూరు, వంగల దాలి నాయుడు, బలిజిపేట మండల అధ్యక్షులు బంకురు పోలి నాయుడు, తెంటు శ్రీకాంత్, చింతాడ కామేష్, అలజింగి సింహాచలం, యోగి రెడ్డి అప్పలనాయుడు, అల్లు హరికృష, గౌరీ శంకర్, రఘు మండల అప్పలనాయుడు, చిట్ల గణేష్, చీమల సతీష్, నేరేడు బిల్లీ వంశీ, రమేష్ తదితరులు మంగళవారం పార్వతీపురం మన్యం జిల్లా అదనపు ఎస్ .పి. డాక్టర్ ఓ. దిలీప్ కిరణ్ కలిసి ఆత్యం క్వారీ చేస్తున్న ఆగడాలపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్వారీ అనుమతులు లేకుండా తారు, సిమెంట్, బ్లాస్టింగ్, క్రషర్ తదితర కార్యక్రమాలను చేపడుతుందన్నారు. ఆయా కార్యక్రమాలకు గాను క్వారీ నుండి గ్రామాల సమీపంలో ప్రైవేటు వ్యక్తుల తోటలో మొక్కలు తొలగించి రోడ్డు వేసి దౌర్జన్యంగా వాహనాలను రాకపోకలు సాగిస్తున్నాయన్నారు. ఆయా వాహనాలు రాకపోకల వలన పరిసర గ్రామాలు పెదగుడబ, కొంకడివరం తదితర గ్రామాల ప్రజలు పిల్లలు, అవస్థలు పడుతున్నారన్నారు. బ్లాస్టింగ్ చేసేటప్పుడు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వాటి వలన పొల్యూషన్ పెరిగి, పర్యావరణం దెబ్బతిని గ్రామస్తులు అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. ఇదేమని ప్రశ్నిస్తే తిరిగి కేసులు పెడుతున్నారన్నారు. తక్షణమే దీనిపై తగు చర్యలు తీసుకోవాలని వినతి పత్రాన్ని అందజేశారు. స్పందించిన జిల్లా అదనపు ఎస్పీ తగు చర్యలు చేపడతామన్నారు. ప్రభుత్వ నిధులు సుమారు రెండు కోట్ల రూపాయలు ఉపాధి హామీ నిధులతో ఎవరికి ఉపయోగం లేని రోడ్డు వేయటం పట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారాన్ని తీసుకునేందుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు కలిసి అక్కడ జరుగుతున్న వ్యవహారాన్ని వ్యవహరించారు. తక్షణమే దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి స్పందించిన జాయింట్ కలెక్టర్ ఆర్డిఓ తో మాట్లాడి తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసైనికులు, బాధిత గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## శ్రామిక నగర్‌లో పాక్షికంగా రోడ్ల నిర్మాణం

### కదిలొచ్చిన అధికారులు...



**నెల్లూరు (జనస్వరం) :** జనసేన తరపున గత నెలరోజులుగా శ్రామిక నగర్ లో రోడ్లు, డ్రైనేజీ, నీరు సరఫరా దుస్థితిని వివరిస్తూ పలుమార్లు జనసేన తరఫున ప్రశ్నించిన సంగతి విదితమే.. ఈ సందర్భంగా కార్పొరేషన్ అధికారులు ఆ ప్రాంతం ను సందర్శించి మొత్తం ఎస్టిమేట్ చేస్తే దాదాపుగా 55 లక్షలు అవుతుంది. ప్రస్తుతానికి కార్పొరేషన్ లో నిధులు లేవు కాబట్టి ముఖ్యంగా అవసరమైన రోడ్లను గుర్తించి వాటి నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. స్థానికులతో మాట్లాడి స్కూలు వెనుక రోడ్డు అలాగే తమ గ్రామ దేవత పోలేరమ్మ వద్ద గల వీధులను ముందుగా వేయవలసిందిగా స్థానికులు కోరారు. వీలైనంత త్వరగా ఈ రెండు రోడ్లను నిర్మిస్తామని స్థానిక సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. మౌలిక వసతుల లేమి తో ప్రాంత వాసులు నానా ఇబ్బందులకు గురి అవుతున్నారని అధికారులు త్వరగా స్పందించి ముందుకు వచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందించాల్సిందిగా కోరారు. శ్రామిక నగర్ లో మంచినీటి సరఫరా రెండు రోజులకు ఒకసారి ఒక గంట మాత్రమే వస్తుంది,కలుషితమైన మీరు వస్తుందని వాటిని నివారించాల్సిందిగా తెలిపారు. వైయస్సార్ నగర్ లో నీటి ట్యాంకు ద్వారా సరఫరా చేసే నీరు కొన్ని ప్రాంతాలకు అందట్లేదని తగు చర్యలు తీసుకొని ఆయా ప్రాంతాలకు అందే విధంగా చేయాలని కోరారు. అలాగే ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి పైపులైన్ కనెక్షన్ ఇప్పించేందుకు మేము కూడా ప్రయత్నిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, స్థానిక నాయకులు శ్రీను, హేమచంద్ర యాదవ్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి, రంగా ఆదర్శప్రాయులు

### వేంపల్లి గౌరీ శంకర్

**విజయవాడ (జనస్వరం) :** స్థానిక 47వ డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షుడు వేంపల్లి గౌరీ శంకర్ ఆధ్వర్యంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు, బెజవాడ బెబ్బులి వంగవీటి రంగా జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ వారి హింస పాలనకు అంతమొందించేందుకు కృషి చేసిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు అని, బెజవాడ రాజకీయం గురించి మాట్లాడాలంటే రంగా పేరు తప్పకుండా ప్రస్తావించాలన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అయన చేసిన కృషి వెలకట్టలేనిదని తెలిపారు. అల్లూరి సీతరామరాజు, వంగవీటి రంగా తక్కువ కాలం జీవించిన చరిత్రలో నిలిపోయారని కొనియాడారు. వారి అడుగుజాడల్లో నడుస్తూ.. వారి ఆశయ సాధనకు కృషి చేస్తున్న జనసేన అధినేత పవన్ కల్యాణ్ ను సీఎం చేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నారంశెట్టి కూర్మారావు, మద్దాల సంగీత, బసవ నరేష్, పడాల ప్రసాద్, మదాసు అప్పారావు, చంటి, బసవ ప్రసాద్, వెంకట్రావు, ప్రసాద్, వీర మహిళ, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.



## రైతు సంఘం నేతలతో సమావేశం అయిన వాసగిరి మణికంఠ

**గుంతకల్ (జనస్వరం) :** అనంత జిల్లా జనసేన కార్యదర్శి వాసగిరి మణికంఠను కలిసిన సీనియర్ రైతు సంఘం నేత టిసి నారాయణరెడ్డి. ఈ సందర్భంగా వ్యవసాయ రంగం పతనానికి కారణమైన రాష్ట్ర ప్రభుత్వ లోబాయిష్ట వ్యవసాయ విధానాలు, ప్రస్తుత ప్రమాదకర పరిస్థితిల్లో వాటిని పరిష్కరించే మార్గాల పై సుదీర్ఘంగా చర్చించారు. రైతు సంఘం నేత టిసి నారాయణ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ సంక్షోభాన్ని, రైతు కష్టాలను పరిష్కరించేందుకు జనసేన పార్టీ కృషి చేయాలని ముఖ్యంగా రైతులకు ఎకరానికి 10 వేల చొప్పున 5 ఎకరాలు వరకు "రైతు కళ్యాణ్" (రైతు మేలు) మే 1వ తేదీన రైతుల ఖాతాలో జమ చేయాలి. పంటల బీమా, ఇన్ పుట్ సబ్సిడీలు మంజూరు చేయాలి. మేధావుల సహకారం, రాష్ట్ర వ్యవసాయ అధికారుల సమన్వయంతో గిట్టుబాటు ధర కొరకు 10 వేల కోట్లు కేటాయించాలి. గతంలో 70 సంవత్సరాల క్రితం "



దున్నే వారిదే భూమి" అనే నినాదం ఉండేది, కానీ ఇప్పుడు దున్నుకో, పంట పండించుకో, పట్టాదారునికి 15% చెల్లించుకో అనేలా పథకం తేవాలి, 60 సంవత్సరాలు దాటిన అవ్వ, తాతలు ఇద్దరికీ 2500 పెన్షన్ మంజూరు, "అమ్మ ఒడి" లాగే "నాన్న ఆలనా పాలన" అనే ఒక పథకాన్ని రూపొందించాలి, చదు వుకున్న నిరుద్యోగులకు సంవత్సరానికి 15 వేలు (ప్రోత్సాహక నిరుద్యోగ భృతి) జనసేన పార్టీ మేనిఫెస్టో పొందుపరచాలని కోరుతూ "బంగారు కలల ప్రజా సంక్షేమ పథకాలు" కు సంబంధించి ఒక కరపత్రాన్ని జనసేన నేతలకు అం దించారు. రైతు సంఘం నేతలతో వాసగిరి మణికంఠ మాట్లాడుతూ స్వాతంత్ర భారతదేశంలో 75 ఏళ్లుగా, దశాబ్దాలుగా రైతాంగ సమస్యలతో సతమవుతమ వుతున్న రైతాంగానికి ఇప్పటికీ పరిష్కారం లభించకపోవడం విచారకరం. ప్రస్తుతం క్షేత్ర స్థాయిలో జనసేనాని పవన్ కళ్యాణ్ "వారాహి యాత్ర" ద్వారా గ్రామ స్థాయి నుండి రైతుల కష్టాలను తెలుసుకొని తీర్చడంలో ముందుంటారని ముఖ్యంగా భారతదేశ చరిత్ర లోనే రైతులకు పెన్షన్ పథకాన్ని ప్రవేశపెడతానని చెప్పిన మొట్టమొదటి నాయకుడు పవన్ కళ్యాణ్ అని వివరించారు, వ్యవసాయమే ఈ దేశ ప్రజల జీవిత విధానమని, రైతులలో గొప్ప శక్తి ఉంది, మన సమస్యలకు మనమే పరిష్కారాలు వెతుక్కోవాలి, ఐక్యంగా కృషి చేస్తే అన్ని సాధించవచ్చునని, రైతు సంఘం నాయకులు తమ సందేహాలను నివృత్తి చేసుకొని జనసేన పార్టీలోకి వచ్చి రైతుల సమస్యల పరిష్కారానికి సహకరించాలని టిసి నారాయణ రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో గుంతకల్ జనసేన పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు బండి శేఖర్, కురువ పురుషోత్తం సీనియర్ నాయకులు గాజుల రాఘవేంద్ర రైతు సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు.

# అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయండి



జనసేన పార్టీ నాయకులు

**విజయనగరం (జనస్వరం) :** అధికారంలోకి వస్తే ఆరు నెలల్లో అగ్రిగోల్డ్ సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి మాటలు నేడు ఏమయ్యాయని జనసేన పార్టీ నాయకులు ప్రశ్నించారు. గురువారం జనసేన పార్టీ రాష్ట్ర కార్యక్రమాల నిర్వహణ కార్యదర్శి బాబు పాలూరు, జిల్లా నాయకులు వంగల దాలి నాయుడు, ఖాతా విశ్వేశ్వరరావు, చిట్లి గణేష్, అన్నాబత్తుల దుర్గాప్రసాద్, గుంట్రెడ్డి గౌరీ శంకర్, కర్రీ మణి, కొల్లి వెంకటరావు, తదితరులు విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో రూ.1183 కోట్లు కేటాయించి, 11 లక్షలు చిన్న డిపాజిట్ దారులకు డబ్బు చెల్లిస్తానని ఆరు మాసాల్లో మొత్తం డిపాజిట్ దారులకు డబ్బు చెల్లించే బాధ్యత నాదని, కోర్టు సంగతి కంపెనీ సంగతి సైతం చూసుకుంటానని ఎన్నికల ముందు అగ్రిగోల్డ్ బాధితులకు ఇచ్చిన హామీని మర్చిపోవడం అన్యాయమన్నారు. లేకపోతే వైసిపి అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు దాటినప్పటికీ అగ్రి గోల్డ్ బాధితుల సమస్య పరిష్కారానికి మాత్రం ఇంకా ఆరు నెలలు వారి దృష్టిలో పూర్తి కాలేదేమోనని ఎద్దేవా చేశారు. సిపిఎస్ మొదలుకొని అగ్రిగోల్డ్ లాంటి పలు దొంగ హామీలిచ్చి ఆ ఓట్లతో గద్దెనెక్కి వారిని మర్చిపోవడం అన్యాయమన్నారు. ఇప్పటికీ 20 వేల రూపాయల లోపు డిపాజిట్ చేసిన సుమారు మూడున్నర లక్షల మందికి, 20వేల రూపాయలు డిపాజిట్ చేసిన సుమారు ఆరున్నర లక్షలమందికి దాదాపు రూ.3,080 కోట్ల మేర చెల్లించాల్సిన పరిస్థితి ఉందన్నారు. ప్రస్తుతం కంపెనీ ఆస్తులు రెట్టింపు అయ్యాయని, కంపెనీ ప్రభుత్వం చేతిలో ఉన్నప్పటికీ డిపాజిట్ దారులకు, ఏజెంట్లకు డబ్బు చెల్లించడంలో కాలయాపన చేయటం సరికాదన్నారు. మాట తప్పను మడమ తిప్పను అని పాదయాత్ర సందర్భంగా పదేపదే అగ్రిగోల్డ్ బాధితులకు హామీ ఇచ్చిన వైసీపీ ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితుల సమస్యను పట్ల మాట తప్పినట్లేనని, మడమతిప్పినట్లేనన్నారు. అలాగే అగ్రిగోల్డ్ బాధితుల ఆత్మహత్యలు, అసహజ మరణాలతో మృతి చెందిన కుటుంబాలకు సైతం 10 లక్షల రూపాయలు పువ్వుల్లో పెట్టి ఇంటికి పంపిస్తాం అన్న ముఖ్యమంత్రి ఆ మాట కూడా మర్చిపోవడం దురదృష్టకరమన్నారు. ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులతో పిల్లలు చదువులు ఆగిపోవడం, పెళ్లిళ్లు చేయలేక, ఆరోగ్య సమస్యలతో అగ్రి గోల్డ్ బాధితులు మానసికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. అనేక సంక్షేమ పథకాలను బటన్ నొక్కి పేదలకు అందిస్తున్న ముఖ్యమంత్రికి అగ్రిగోల్డ్ సమస్య పరిష్కరించాలన్న ఆలోచన ఉంటే ఆ సమస్య ఏపాటిది అన్నారు. అగ్రిగోల్డ్ బాధితుల చెల్లింపులు విషయంలో ప్రభుత్వం కంపెనీకి వత్తాసు పలుకుతుందేమోనన్న అనుమానం కలుగుతుందన్నారు. కంపెనీ ఆస్తులు ప్రభుత్వం చేతిలో ఉండగా నాన్చుడు ధోరణి ఎందుకు అని ప్రశ్నించారు. అగ్రీ గోల్డ్ బాధితుల డిపాజిట్లు చెల్లింపుల్లో ప్రభుత్వం ఎందుకు తాత్సారం చేస్తుందని ప్రశ్నించారు. తక్షణమే అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసైనికులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ కు నివాళులు



**కొండపల్లి, (జనస్వరం) :** స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా కొండపల్లి మున్సిపాలిటీ జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మైలవరం నియోజకవర్గం ఇంచార్జ్, అధికార ప్రతినిధి అక్కల రామ్మోహన్ రావు (గాంధీ) మాట్లాడుతూ ఆయన గొప్పతనాన్ని గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు అశోక్ బాబి, రాగల నాని, శ్యామల సుజాత,పగిడిపల్లి వెంకట్, దేవరకొండ చరణ్ జనసేన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జయరాం రెడ్డి ఆధ్వర్యంలో "ఇంటింటా జనసేన"



**అనంతపురం, (జనస్వరం) :** స్థానిక రాజీవ్ కాలనీ పంచాయతీలో.. శ్రీ సాయి విద్యా మందిర్ కాలనీ ప్రజలతో మమేకమై జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఏ ఆశయ సాధన కోసమైతే జనసేన పార్టీని స్థాపించారో... ఆ ఆశయాలను వివరిస్తూ స్థానిక ప్రజలతో మమేకమై స్థానిక సమస్యలు తెలుసుకొని జనసేన పార్టీ ఆవశ్యకతను, క్రియాశీలక సభ్యత్వ ఆవశ్యకతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లీగల్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ,భవాని నగర్ మంజునాథ్ మహేష్, బండారు తేజ, జిలాన్, గోవర్ధన్, భువన, అలోక్, హరి, మహేష్, రాజశేఖర్, రవి, శివ, నంద, నవీన్, యువ తేజ, దేవరాయల విజయ్, వెంకటరమణ ప్రసాద్ బాల కార్తీక్, ముకుంద, వెంకట సాయి కృష్ణ, ధీరజ్, ఇమ్రాన్, వెంకటకృష్ణ, సాయి, ప్రవీణ్ కుమార్, రషీద్, నారాయణ నాయక్, సురేంద్ర, హేమంత్ నాయక్, వరప్రసాద్, కళ్యాణ్, కర్ణ, ప్రసన్న నాయక్, రాజు, మహేష్ కుమార్, ప్రవీణ్ కుమార్, వెంకటకృష్ణ, ప్రణీత్ కుమార్, మహేశ్వర్ రెడ్డి ఈశ్వరయ్య, ఓబులేసు జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా క్షేమమే పవన్ కళ్యాణ్ అభిమతం

**విశాఖపట్నం (జనస్వరం) :** పవనన్న ప్రజా బాట కార్యక్రమంలో డాక్టర్ కందుల వెల్లడి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని దక్షిణ నియోజకవర్గం జనసేన నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు అన్నారు. ఆయన ఆధ్వర్యంలో చేపడుతున్న పవనన్న ప్రజా బాట కార్యక్రమం 71వ రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన పలు వార్డులలో పర్యటించారు. జనసేన అధికారంలోకి వస్తే చేసే మంచి పనులను, సంక్షేమ కార్యక్రమాలను, అభివృద్ధి పనులను ప్రజలకు తెలియజేశారు. రాష్ట్ర అభివృద్ధికి జనసేన పార్టీ కట్టుబడి ఉందని చెప్పారు. ప్రజా క్షేమమే పవన్ కళ్యాణ్ అభిమతమని వెల్లడించారు. పార్టీలకు అతీతంగా ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో రాజకీయాలకు వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ ఆయన సిద్ధాంతాలకు కట్టుబడి తాను జనంలోకి వెళ్తున్నట్లు చెప్పారు. ప్రజలు అధికార మార్పు కోసం ఎదురుచూస్తున్నారని, వచ్చే ఎన్నికల తర్వాత వైసిపి అధికారంలోకి వచ్చే అవకాశం లేదని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికలలో జనసేన పార్టీ పోటీ చేసే ప్రతి చోట మెజార్టీ ఓట్లతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు మార్పు కోరుకోవడం వల్ల వచ్చే ఎన్నికలలో భారీ మార్పు సంభవిస్తున్నట్లు వెల్లడించారు. ప్రజలు జనసేన వెంట ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు లుక్స్ గణేష్, ప్రసాద్, బద్రి, గాజుల శ్రీను, హరీష్, అశోక్, వర, సునీత, మంగ, కుమారి, జనసేన యువ నాయకులు కందుల కేదార్నాథ్, కందుల బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



# జనసైనికుడి కుటుంబానికి అండగా మాకినీడి శేషుకుమారి



**పిఠాపురం (జనస్వరం) :** జనసేన పార్టీ కార్యకర్త తుమ్మలపల్లి సత్యనారాయణ( చిన్ని) కుటుంబానికి జనసేన పార్టీ అండగా ఉంటుందని పిఠాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మాకినీడి శేషు కుమారి భరోసా ఇచ్చారు. కుమారపురం గ్రామానికి చెందిన తుమ్మల పల్లి సత్యనారాయణ (చిన్ని) కుటుంబాన్ని గురువారం ఆమె పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఇన్చార్జి మాకినీడి శేషుకుమారి మాట్లాడుతూ పిఠాపురం మండలం కుమారపురం గ్రామానికి చెందినటువంటి పార్టీ ఆవిర్భావము నుంచి పార్టీకి అహర్నిశలు కష్టపడి అనేక సేవలు అందించిన మన తుమ్మలపల్లి చిన్న రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగిందనీ ఆయన మరణాన్నికి చింతిస్తూ ఆయన కుటుంబానికి అండగా తాను, జనసైనికులు ఉంటారన్నారు. నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జిగా చిన్న కుటుంబానికి ఏ కష్టం రాకుండా చూసుకుంటానని హామీ ఇచ్చారు ఈ నేపథ్యంలో చిన్నా కుటుంబ అవసరాల నిమిత్తం రూ.5000 ఆర్థిక సహాయం అందించారు. చిన్న కుటుంబానికి ఇంటి ఆడపడుచులా అండగా ఉంటూ మంచి చెడుల్లో భాగస్వామ్యం పొంచుకుంటానని శేషు కుమారి తెలిపారు. జన సేన పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చిన్నా కుటుంబానికి శాశ్వత పరిష్కారం చూపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాటికాయల సింగయ్య (శివ), ముద్రగడ శ్రీను, తుమ్మలపల్లి రవి, సాధనాల రాజా, జనసైనికులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 15న జనసేన జన ఘోష- జనసేన బరోసా ప్రారంభం



**ఉరవకొండ (జనస్వరం) :** గత నాలుగున్నర సంవత్సర కాలంలో అధికార వైసిపి అవలంబించిన ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ... జనసేన అధికారంలోకి వస్తే జరగబోయే మేలును వివరిస్తూ ఈనెల 15వ తేదీ నుండి జన ఘోష - జనసేన బరోసా కార్యక్రమానికి ప్రారంభించినట్లు జనసేన జిల్లా కార్యదర్శి గౌతమ్ కుమార్ గారు తెలిపారు. స్థానిక జనసేన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో గౌతమ్ కుమార్ మాట్లాడుతు జనఘోష - జనసేన బరోసా కార్యక్రమంలో భాగంగా ఉరవకొండ నియోజకవర్గంలోని 5 మండలాలు ప్రతి పంచాయతీలలో ప్రతి గ్రామంలో రాబోవు రోజుల్లో విస్తృతంగా పర్యటిస్తామన్నారు. స్థానిక సమస్యలు తెలుసుకొని సమస్యల పరిష్కారమే ధ్యేయంగా చేసుకొని స్థానిక ప్రజలతో మమేకం అవడం ఈ కార్యక్రమం ఉద్దేశం అన్నారు. అలాగే జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి వారాహి యాత్రలో ఇచ్చే హామీలకు విస్తృత స్థాయిలో ప్రచార కల్పిస్తూ.. జనసేన పార్టీని ఆదరించి, అధినేత పవన్ కళ్యాణ్‌ని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేస్తామన్నారు. వైసిపి అధికారంలోకి రాకముందు ప్రజలకు ఇచ్చిన హామీలు ఎంతవరకు అమలు చేశారో తెలియచేస్తామన్నారు.. స్థానిక సమస్యలపై సమరభేరి మ్రోగిస్తూ జనవాణి వినిపిస్తామన్నారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నాయకత్వంలో వైసిపిని గద్దె దింపుతాం.. ఉరవకొండలో జనసేన జెండా ఎగురవేస్తామని జిల్లా కార్యదర్శి గౌతమ్ కుమార్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ మండల అధ్యక్షులు చంద్రశేఖర్, విడపనకల్ గోపాల్, వజ్రకరూరు అచనల కేసవ, బెలుగుప్పా సుదీర్, కుడెరు నగేశ్, దేవేంద్ర, ఉపాధ్యక్షులు రాజేశ్, మల్లి కార్జున రమేశ్, ఓబులేసు, నీలకంఠ, బోగేశ్, మని కుమార్, సోము తదితరులు పాల్గొన్నారు.

# కేతిరెడ్డి పెన్షన్ తీసేస్తే సొంతంగా పెన్షన్ ఇస్తూ ఆదుకుంటున్న చిలకం మధుసూదన్ రెడ్డి

**ధర్మవరం (జనస్వరం) :** సేవ్ ధర్మవరం కార్యక్రమం ధర్మవరం నియోజకవర్గం జనసేన పార్టీ ఆధ్వర్యంలో 29 వ వార్డ్ సుందరయ్య నగర్ లో నిర్వహించారు. ప్రజల కష్టాలను తెలుసుకొని తప్పకుండా జనసేన పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం అక్కడి నుంచి ఇటీవల కేతిరెడ్డి రోడ్డు వేయలేదని సుందరయ్య నగర్ కు చెందిన ఓ వృద్ధురాలు సాలమ్మ సేవ్ ధర్మవరంలో కార్యక్రమంలో చిలకం మధుసూదన రెడ్డి దృష్టికి తెచ్చినందుకు ఆవిడ పెన్షన్ తీసివేయడం జరిగింది. తనకు పెన్షన్ వచ్చేదాకా ప్రతినెలా తనకు జనసేన పార్టీ తరపున నేనే పెన్షన్ ఇస్తానని హామీ ఇచ్చి ఈ నెల పెన్షన్ డబ్బులు రూ 3 వేల రూపాయలు ఇచ్చారు. అదే సుందరయ్య నగర్ కు చెందిన పుల్ల గోవింద్ గారు ఇటీవల నాయన పల్లి క్రాస్ దగ్గర యాక్సిడెంట్ కు గురవ్వడంతో వారి కుటుంబ సభ్యులకు 2 వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.



## చింతలపూడి నుండి రహదారి నిర్మాణం చేపట్టాలి



**చింతలపూడి, (జనస్వరం) :** చింతలపూడి నుండి రహదారి నిర్మాణం చేపట్టాలని చింతలపూడి నియోజకవర్గ ఇంచార్జ్ మేక ఈశ్వరయ్య, చింతలపూడి మండల అధ్యక్షులు చిదరాల మధు బాబు డిమాండ్ చేశారు. రహదారి పోరుబాట మహా పాదయాత్రలో కలిసి మద్దతు తెలిపి వారితో కలిసి పాదయాత్రలో నూజివీడు నియోజకవర్గ నాయకులు పాశం నాగబాబు, చాట్రాయి మండల నాయకులు కోటేశ్వరరావు, గంగాధర్ ముసునూరు మండల ప్రధాన కార్యదర్శి పల్లి రాజు పాల్గొన్నారు.

## శ్రీ సౌమ్యనాథ స్వామి భక్తుల కోసం ఉచిత ఆటోలు ఏర్పాటు



**రాజంపేట (జనస్వరం) :** శ్రీ సౌమ్యనాథ స్వామి కళ్యాణోత్సవానికి వచ్చే వేళ్ళే భక్తుల కోసం ఉచిత ఆటోలు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర జనసేన పార్టీ అధికార ప్రతినిధి కీర్తన, రాజంపేట జనసేన పార్టీ నాయకులు అతికారి దినేష్, జనసేన జెండా ఊపి ప్రారంభించారు. మొదటిసారి ప్రతిష్టాత్మకంగా తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీ సౌమ్యనాథ స్వామి కళ్యాణోత్సవంలో వేలాది సంఖ్యలో పాల్గొనే ప్రజల కోసం జనసేన పార్టీ కువైట్ వారు దాదాపుగా 20 ఉచిత ఆటోలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.నాగరాజు, పంద్రా రంజిత్, పోకల వెంకటయ్య, గంటా రమేష్, చిన్నా, హేమంత్, ఉపేంద్ర, వాసు, గుగ్గిళ్ళ నాగార్జున, మస్తాన్, వెంకటేష్, భరత్, మంకు వెంకటేష్, హరీష్, పాల్గొన్నారు.

## జనసేనానిపై వ్యక్తిగత విమర్శలు చేసిన వారిని శిక్షించాలి



**కాకినాడ, (జనస్వరం) :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రభుత్వ వైఫల్యాల మీద సహేతుకమైన విమర్శలు చేసినప్పుడల్లా వాటికి సమాధానం చెప్ప లేని వైసిపి నాయకులు పవన్ కళ్యాణ్‌పై వ్యక్తిగత విమర్శలు చేయడం, వ్యక్తిత్వ హననం చేయడం పరిపాటి అయిపోయింది. తాజాగా మరోసారి పవన్ కళ్యాణ్ కుటుంబంలోని స్త్రీలను టార్గెట్ చేసి దుర్భాషలు మాట్లాడడం జరుగు తోంది. ముఖ్యంగా వర్రా రవీంద్రరెడ్డి అనబడే కుసంస్కారి సోషల్ మీడియా వేదికగా చేసిన పోస్టింగులు సభ్య సమాజం తలదించుకొనేలా ఉన్నాయి.. శాం తిభద్రతలు కాపాడవలసిన గురుతర బాధ్యతలో ఉన్న మీరు సదరు అసాంఘిక వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకొని మహిళల గౌరవాన్ని, ప్రజల హక్కులను కాపాడవలసిందిగా కోరుచూ ఈ మా లేఖను కంప్లైంట్ గా స్వీకరించి అతని మీద ఎఫ్ఐఆర్ వేయవలసిందిగా కరప పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ కు ఫిర్యా దు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కరప గ్రామ అధ్యక్షులు పేకెటి దుర్గాప్రసాద్, కరప మండల అధ్యక్షులు బండారు మురళి, సీనియర్ నాయకులు భోగి రెడ్డి కొండబాబు, యళ్ళ హరినాథ్, జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి భోగిరెడ్డి గంగాధర్, కరప మండల ఉపాధ్యక్షులు సైనివరపు భవాని శంకర్, అనుకుల రాంబాబు, సుందర సత్తిబాబు, మండల కమిటీ సభ్యులు పప్పులు మల్లి బాబు, పేపకాయల పవన్ కుమార్, నియోజకవర్గ సోషల్ మీడి యా ఇంచార్జ్ నల్లే ప్రసన్నకుమార్, జనసేన పార్టీ నియోజకవర్గ ఐటీ విభాగం నుండి గంటి యారిస్, నియోజకవర్గ ప్రోగ్రామ్స్ కమిటీ సభ్యుడు బండారు మణికంఠ, కరప మండల నాయకులు జిల్లెల్ల ప్రసాద్, యళ్ల వీర వెంకట సత్య నారాయణ, పుణ్యమంతుల సత్యనారాయణ, కోన వీరభద్ర రావు, శాఖ శ్రీని వాస్, గొల్లపల్లి చంద్రశేఖర్, శాఖ వంశి, చెక్కపల్లి మణికంఠ జనసైనికులు పాల్గొన్నారు.

# రాష్ట్ర రాజకీయాలలో జనసేన పార్టీ కీలక పాత్ర పోషిస్తుంది

**కందుల నాగరాజు**



**విశాఖపట్నం, (జనస్వరం) :** పవనన్న ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా శనివారం 36 వ వార్డులో దక్షిణ నియోజకవర్గం జనసేన నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు పర్యటించారు. పర్యటనలో భాగంగా పుష్పవతి అయిన క్రిష్టి అనే అమ్మాయి కి పట్టు బట్టలు, వెండి పట్టీలు అందజేశారు. ఆయన ఆధ్వర్యంలో చేపడుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం శనివారం నాటితో 73వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గంలో 73 రోజులపాటు నిర్విరామంగా పవనన్న ప్రజాబాట కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి నేరుగా వెళ్లి ప్రజలను కలిసి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగిందన్నారు. పవన్ కళ్యాణ్ అధికారంలోకి వస్తే ప్రజలకు చేసే మంచి పనులను అందరికీ వివరించడం జరిగిందన్నారు. రాష్ట్ర రాజకీయాలలో జనసేన పార్టీ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో జనసేన నాయకులు కార్యకర్తలు, పార్టీ శ్రేణులు అంతా కలిసి సమన్వ యంతో పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో విశాఖలో కూడా జనసేన పార్టీ జండా ఎగరడం ఖాయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్ర మంలో జనసేన నాయకులు వర, శ్రీదేవి, కోదండ మ్మా, రాజేశ్వరి, వెంకటి, రాజు, దుర్గ, కుమారి, జనసేన యువ నాయకులు కందుల కేదార్నాథ్, కందుల బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు దినోత్సవం పేరుతో మరో మోసం



**కళ్యాణదుర్గం, (జనస్వరం) :** ఆంధ్రప్రదేశ్ రైతులను వంచనకు గురి చేసిన సీఎం జగన్ రైతు దినోత్సవం పేరుతో రైతులను మరోసారి మోసగించడానికి కళ్యా ణదుర్గంకి రావడం సిగ్గుచేటని, వైసిపి ప్రభుత్వం నాలుగు సంవత్సరాలలో కళ్యాణదుర్గం నియోజక వర్గంలో చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు... జీడిపల్లి నుండి నియోజక వర్గంలో 114 చెరువులను నింపుతూ కుందుర్పి బ్రాంచ్ కెనాల్ కలుపుతూ బిటీపి కి నీళ్లు తీసుకెళ్లే ప్రాజెక్టును వైసిపి సర్వనాశనం చేసిందన్నారు. 92 కిలోమీటర్లు కెనాల్ తవ్వాల్సి ఉండగా ఎక్కడ పనులు అక్కడ ఆగిపోయాయి... సామాగ్రి తుప్పు పట్టిపోయిందని ఒక్క పంప్ హౌస్ నిర్మించారా అని నిలదీశారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో వైసిపి చేసిన అభివృద్ధి శూన్యమని, నాలుగేళ్లలో మంత్రి సాధించింది చెరువు కబ్జాలు, 100 ఎకరాలలో తను ఫామ్ హౌస్ ఏర్పాటు చేసుకోవడమే అని సీఎం దాన్ని ప్రారంభిస్తే మంచిదని ఎద్దేవా చేశారు. రైతులను నట్టేట ముంచిన ప్రభుత్వం రైతు దినోత్సవం నిర్వహించడం దారుణమన్నారు. తెలంగాణలో రైతులకు పెట్టుబడి సాయం ఎకరాకు పదివేలు ఇస్తున్నారని, వైసిపి ప్రభుత్వం సంవత్సరానికి 6000 ఇచ్చి రైతులను పండుగ చేసుకో మనడం సిగ్గుచేటు అన్నారు. జిల్లాలో అధికంగా సాగు చేస్తున్న వేరుశెనగ రైతుల కు సరైన బీమా ఇవ్వకుండా దగా చేయడం వాస్తవం కాదా అన్నారు. హంద్రీనీవా కాలువను 5000 క్యూసెక్కులకు పెంచి సమాంతరంగా మరో ఐదు వేల క్యూసెక్కుల కాలువ తవ్విస్తాను అన్న హామీ ఏమైందని నిలదీశారు. కేసుల భయంతోనే కర్ణాటక అక్రమంగా నిర్మిస్తున్న అప్పర భద్ర, నవలి ప్రాజెక్టులను వ్యతిరేకించలేదన్నారు. వైసిపికి చిత్తశుద్ధి ఉంటే తుంగభద్ర కాలువను అధునీకరణ తోపాటు తుంగభద్ర వరద సమాంతర కాలువ తవ్వాలన్నారు. అకాల వర్షాలు వల్ల నష్టపోయిన అరటి, మిర్చి మొక్కజొన్న రైతులను ఏమాత్రం పట్టించుకోలేదని తెలియజేశారు. జనసేన పార్టీని పవన్ కళ్యాణ్‌ని చూస్తేనే వైసిపి నాయకులకు భయం పట్టుకుంటుంది ఎందుకంటే వారు అవినీతిలో నిత్యం జీవిస్తూ ఉన్నారు కాబట్టి జనసేన పార్టీకి ఎన్నికల కమిషన్ గాజు గ్లాసు గుర్తును కేటాయించిందని కళ్యాణదుర్గం ఎమ్మెల్యేకి ఈ మాత్రం తెలియక ఏదేదో మాట్లాడుతున్నారని బాల్యం రాజేష్ తెలియజేశారు. నియోజకవర్గం లోని రైతులు యువత ఉపాధి లేక పక్క రాష్ట్రం బెంగళూరుకి వలసలు వెళ్తున్న విషయం మీకు తెలియదా? వచ్చి ఎన్నికల్లో మీకు టికెట్టు రాదు వచ్చిన గెలిచే అవకాశం లేదని హెచ్చరించారు. ఎందుకంటే కళ్యాణదుర్గం నియోజకవర్గానికి మీరు చేసినది ఏమీ లేదని ఓటర్లు సామాన్య ప్రజలు అందరికీ తెలిసినదే అని తెలియజేశారు.

## గుంటూరు ఛానల్ ను పర్చూరు వరకు పొడిగించాలి



**గుంటూరు, (జనస్వరం) :** 11 రోజులుగా గుంటూరు ఛానల్ ను పర్చూరు వరకు పొడిగించాలని నల్లమడ రైతులు గుంటూరు కలెక్టర్ కార్యాలయం ఎదురుగా సామూహిక దీక్షలు చేయుచున్నారు. ఈరైతు దీక్ష కు జనసేన పార్టీ నాయకులు మద్దతుగా నేడు సామూహిక దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పు వెంకటరత్తయ్య మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా రైతులు ఈపోరాటాన్ని కొనసాగిస్తున్నారు. కాని గతంలో అధికారాన్ని చేపట్టిన ప్రభుత్వాలు మాత్రం మొద్దు నిద్ర పోయినాయని వెంకట రత్తయ్య అన్నారు. కాని పాదయాత్రలో పర్చూరు, పెదనందిపాడు, ప్రత్తిపాడు అనేక సభలలో వాగ్దానాలు చేసి అధికారం లోకి వచ్చిన తర్వాత ఈఛానల్‌ను పర్చూరు దాకా పొడిగించటానికి నిధులు వేంటనే కేటాయిస్తానని చెప్పిన ఈ ముఖ్య మంత్రి నేటికి కూడా కార్యరూపం దాల్చలేదు అంటే రైతులపై కపటప్రేమ చూపుతున్నారని వెంకటరత్తయ్య అన్నారు. గుంటూరు ఛానల్ ను పర్చూరు దాకా పొడిగింపునకు ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించాలని గుంటూరు జిల్లా కార్యదర్శి సోమరౌతు అనురాధ అన్నారు. మహిళా రైతులు కూడా ఈ సామూహిక దీక్షలో పాల్గొనేందుకు వచ్చినారంటే రైతులకు ఇబ్బందులు ఏ విధంగా ఉన్నాయోనని ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరవాలని అనురాధ అన్నారు. గుంటూరు పట్టణ ఉపాధ్యక్షులు చింతా రేణుకా రాజు మాట్లాడుతూ గత ఎన్నో సంవత్సరాలుగా వున్నటువంటి ఈ రైతుల ఇబ్బందులను గుర్తించి నల్లమడ రైతులను కాపాడాల్సిన బాధ్యతను ప్రభుత్వం తీసుకోవాలని, దీని వలన చివరి వరకు నీరు అందక పంటలు పండక రైతులకు సరి అయిన పనులు లేకపోవడం, బతుకు తెరువు కోసం ఇప్పటికి అనేక రకాలుగా రైతులు చితికిపోతున్నారని రేణుకా రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టి గుంటూరు పట్టణ కార్యదర్శులు పావులూరి కోటేశ్వం రావు, బండారు రవీంద్ర, డివిజన్ అధ్యక్షులు గడ్డం రోశయ్య, తోటకూర విజయ్, రాజధాని రైతు నాయ కులు అనుమాలు గాంధి, నల్లమడ రైతు సంఘం నాయకులు డాక్టర్ కోల్లా రాజమోహన్, హరిబాబు, యార్లగడ్డ అంకమ్మ చౌదరి, జాస్తి వీరయ్య చౌదరి, ప్రొఫెసర్ విజయకుమార్, దోప్పలపూడి సుబ్బాయమ్మ, దోప్పలపూడి సీతమ్మ, మహిళలు రైతులు పాల్గొన్నారు.

## ధర్మవరం చీరల వ్యాపారిపై దాడి చేసిన వారిని శిక్షించాలి



**ధర్మవరం, (జనస్వరం) :** రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తన స్వగృహంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. మీడియా ముఖంగా మాట్లాడుతూ ఇటీవల విజయవాడలో ధర్మవరం పట్టుచీరలు వ్యాపారస్తులు గిర్రాజు శశి, కోటమ్ ఆనంద్ లను విజయవాడకు చెందిన ఆలయ సిల్క్స్ యజమాని అవినాష్ అనే వ్యక్తి మీకు డబ్బులు కడతామని విజయవాడకు పిలిపించుకొని డబ్బులు ఎగరగొట్టేందుకు వారిపై అబాండాలు వేసి శారీరకంగా హింసిం చడం ఏంటని చేనేత వర్తకులు భయపడాల్సిన అవసరం లేదని ధర్మవరం ప్రజలంతా మీకు అండగా ఉంటారని అలాగే ధర్మవరం పట్టుచీరల వ్యాపారు లకు విజయవాడ వైఎస్ఆర్సిపి నాయకుడు అవినాష్ తక్షణమే క్షమాపణ తెలియజేయాలని అలాగే పోలీసులు,అధికారులు నిందితున్ని తక్షణమే శిక్షించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తీసుకోకపోతే జనసేన పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత విజయవాడ ఆలయ సిల్క్ యజమాని అవినాష్ ను ధర్మవరంకు తీసుకొచ్చి క్షమాపణ చెప్పించి చట్టపరంగా శిక్షిస్తామని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన రెడ్డి తెలియజేశారు.

# మహిళా సాధికారత జనసేనతోనే సాధ్యపడుతుంది : లోకం మాధవి



**నెల్లిమర్ల (జనస్వరం) :** నియోజకవర్గంలోని పూసపాటి రేగ మండలం వెల్దురు గ్రామంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా పనిచేస్తున్న స్త్రీలని లోకం మాధవి కలసి వారితో ముచ్చటించారు. మాధవి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రం అధోగతి పాలయ్యిందని. పేదవాడు పన్నుల భారంతో ఇబ్బందులు పడుతున్నారని, పేదవాడి సొంతింటి కల ఈ ప్రభుత్వంలో నెరవేరేలా కనిపించలేదని, పరిశ్రమలను తీసుకొని రాకుండా వైసీపీ ప్రభుత్వం అడ్డుకట్ట వేస్తున్నారని పేదవాడి ఆదాయం పెంచే మార్గాలు వనరులు గురించి ఆలోచించకుండా వైసీపీ నాయకుల వ్యక్తిగత స్వలాభాల కోసమే ఆలోచించుకుంటూ పేద ప్రజలను ఇంకా అంధకారంలోకి నెట్టేస్తున్నారని మాధవి మండిపడ్డారు. తాము అధికారంలోకి వస్తే అవినీతి జరగకుండా, పారదర్శకంగా పాలన అంటే ఏంటో చేసి చూపిస్తానని మాధవి తెలిపారు. మాధవి మాటలకు ఎంతో ఆకర్షితులైన మహిళలు తమ మద్దతు ఈ సారి తప్పక జనసేన పార్టీకి మరియు పవన్ కళ్యాణ్‌కి ఉంటుందని, ఒక మహిళగా మాధవి రాజకీయాల్లోకి రావడం ఎంతో హర్షనీయమని మహిళలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి విజయనగరం జిల్లా నాయకులు ఈ లోకం ప్రసాద్, మత్స్యకార విభాగ కార్యదర్శి కారి అప్పల రాజు, మండలం నాయకులు జమ్మిరాజు రాజు, బాసి దుర్గ, గుడివాడ శేఖర్, సతీష్, బి నర్సింగ రావు, రాలి రమణ, సుందరం, కె ఎల్లయ్య రెడ్డి, కే పోత్తయ్య రెడ్డి, కే రమణ, డి లక్ష్మణ, బి నర్సింగ రావు, బి ఆదిరెడ్డి, బి వీరబాబు, కే నాని, బి ఎల్లయ్య, కే సాయి, టి శివాజీ, జి బంగార్రాజు, జి శ్రీను, నారాయుడు పాల్గొన్నారు.